తీన్మార్
తెలుగు దినపత్రిక

# అటు విందు- ఇటు విద్రోహం..

బ్రిటిష్ ప్రధాని రిషి సునాక్ భారతీయ సంప్రదా యాలను గౌరవిస్తూ ఈనెల17వతేదీన లండన్‌లో మకర సంక్రాంతి ఉత్తరాయణం ప్రవేశం సందర్భంగా తన కార్యాలయంలో వారికి,దౌత్యవేత్తలకూ అరిటాకుల్లో భారతీయ వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. యూర ప్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ విందుకు వివిధ దేశాల్లో ఉంటున్న భారతీయులను ఆహ్వానించారు.రిషి సునాక్ బ్రిటన్‌లో స్థిరపడిన భార తీయ కుటుంబానికి చెందిన వారు. కాగా, ఆయన ఇన్ఫో సిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి అల్లు డన్న సంగతి తెలిసిందే. ఆయన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెక్కు సవాళ్ళను ఎదుర్కొం టున్నారు. వాటి లో ఖలిస్తాన్ వాదుల దాడులు ముఖ్యమైనవి.కెనడా కేం ద్రంగా ఖలిస్తాన్ వాదులు తమ కార్యకలాపాలను వివిధ దేశాల్లో విస్తరింపజేస్తున్నారు.ఆస్ట్రేలియాలో ఇటీవల హిందూ ఆలయాలను ధ్వంసం చేశారు.ఈ విష యమై ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బేన్స్ ఇటీవల ఢిల్లి%ు% సంద ర్శించినప్పుడు ఆయన దృష్టికి మన ప్రధాని నరేం ద్రమోడీతెచ్చారు.ఆయనఈ విషయమై త గిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కెనడా ప్రభుత్వంతో కూ డా మన ప్రభుత్వం ఈ విషయమై సంప్రదింపులు జరుపుతోంది.ఖలిస్తాన్ ఉద్యమం 80వ దశకంలో ఎక్కువగా ఉన్న మాట నిజమే అయినా, ఇప్పుడు ఎక్కడా లేదు. తల్లివేరు నుంచి పిల్లవేరు పుట్టుకొచ్చినట్టు ఆ ఉద్యమ ప్రభావంతో ఎదిగిన అమృతపాల్ సింగ్ పంజాబ్‌లో అల జడి సృష్టిస్తున్నారు.ఇటీవల తన అనుచరుణ్ణి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అమృతసర్ సమీపంలోని ఒ క పోలీసు స్టేషన్ వద్ద సాయుధులైన వేలాది మందితో పెద్ద ప్రదర్శన నిర్వహించారు.ఆ ప్రదర్శన సందర్భంగా అత డి అనుచరులు తుపాకులు,కృపాణాలు ఎక్కు పెట్టినా, పోలీసులు సంయమనంతో వ్యవహరించడం వల్ల ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అమ్మృ తపాల్ సింగ్ కోసం పోలీసులు వందకార్లతో వెం టాడి నప్పటికీ అతడు దొరికినట్టే దొరికి పారిపోయా డు.అతడు నేపాల్ మీదుగా కెనడా పారిపోయేందుకు ప్రయత్ని స్తున్నట్టు పోలీసులకు స్పష్టమైన సమాచారం అందింది. పోలీ సుల్లో అతడి ఏజెంట్లు ఉన్నారు. పోలీ సులు వెంటా డుతున్నప్పుడు పంజాబ్‌లోని మోగా జిల్లాలో అతడు మరో కారు ఎక్కి పోలీసుల కన్నుగప్పి పారిపో యాడు. అతడి కోసం పంజాబ్‌లో ఇంటర్‌నెట్‌ని నిలిపి వేసి రాష్ట్రా న్ని అష్ట దిగ్బంధనం చేశారు. లండన్‌లో భార తీయ పతాకాన్ని దించి వేయడంలో భారత కాన్స్యులేట్ అధికా రుల ప్రమేయం ఉందని భావిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపిస్తున్నారు. భారత పతాకాన్ని అవ మా నించడం ద్వారా సునాక్ ప్రతిష్టను దెబ్బతీయడమే ఖలిస్తాన్ వాదుల యత్నంగా కనిపిస్తోంది.

## కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ కు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు

- నాణ్యమైన విద్యకు కేరాఫ్ గ్లోబల్- రెయిన్ బో స్కూల్
- క్రమశిక్షణతో కూడి కూడిన విద్య
- ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు
- ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు కైవసం
- ప్రతిభ పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు
- అవార్డు ప్రకటించిన శ్రీనివాసరామానుజన్ ఫౌండేషన్




పాలేరు, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): నాణ్యమైన విద్యను అభ్యసించాలంటే గతంలో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇతర ప్రాంతాలకు చెందిన వారు సైతం కూసుమంచి గ్లోబల్ రెయిన్ బో విద్యాసంస్థల్లో చదివించేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. కారణం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాలతో విద్యనందిస్తోంది గ్లోబల్- రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల నాణ్యమైన విద్యనందించడం మూలంగా పాఠశాల స్థాపించిన నాటి నుంచి నేటివరకు అప్రతిహతంగా కొనసాగుతోంది. పదోతరగతిలో వందశాతం ఫలితాలు సాధించడమే గ్లోబల్- రెయిన్ బో పాఠశాలలో విద్యాబోధనకు నిదర్శనంగా చెప్పొచ్చు. నవోదయ, గురుకుల వంటి



పోటీ పరీక్షల్లో ఏటా సీట్లు సంపాదిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది గ్లోబల్- రెయిన్ బో యాజమాన్యం, కూసుమంచి మండల కేంద్రంలో గ్లోబల్- రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను 2009 తొలుత ప్రారంభించారు. కూసుమంచి మండలంతో పాటు సూర్యాపేట జిల్లాలలోని అనంతగిరి, మోతే మండలాలకు చెందిన విద్యార్థులకు కూడా ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. ఎన్నో విజయాలు గ్లోబల్- రెయిన్ బో పాఠశాలను స్థాపించిన నాటి నుంచి విద్యార్థులు సత్తాచాటుతున్నారు. ఐదో తరగతి, ఎనిమిదో తరగతి రెసిడెన్షియల్ ప్రవేశాలలో గురుకులాల్లో గ్లోబల్- రెయిన్ బో పాఠశాల విద్యార్థులు సీట్లు పొందారు. ప్రతి ఏటా నవోదయ సీట్లు సాధిస్తున్నారు. 10 ఏళ్ల నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గ్లోబల్- రెయిన్ బో పాఠశాల ప్రత్యేకతగా చెప్పొచ్చు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకుంటున్నారు. జిల్లా స్థాయిలో కూడా ద్వితీయ, తృతీయ స్థానాలను



సాధించారు. 2015-16 నుంచి నూతన యాజమాన్యం ఎండీ ఎర్షాద్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా ప్రమాణాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తోంది. విద్యార్థులకు కరాటే, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు కంప్యూటర్స్, ఐఐటీ, అబాకస్, వంటి అధునాతనమైన విద్యా ప్రమాణాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు అందిస్తున్నారు. అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. శ్రీనివాసరామానుజన్ ఫౌండేషన్ స్థాపించి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారు అందించే సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డును ఈ ఏడాది ఉత్తమ కరస్పాండెంట్ గా గ్లోబల్- రెయిన్ బో కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ ను ఎంపిక చేసింది. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. తమ పాఠశాల కరస్పాండెంట్ ఏర్షాద్ అవార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అవార్డు రావడం పట్ల విద్యార్థులు తల్లిద్రండులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఊరెళ్తున్నారా జరభద్రం అంటున్న పోలీసులు

- పండుగ సెలవులలో దొంగతనాల నివారణకు పోలీసుల సూచనలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- యాచారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య



యాచారం, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): దసరా పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, యాచారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోండి, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. సెలవులలో బయటకు వెలుతున్నప్పుడు సెక్యూరిటి అలారం, మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిది అని అన్నారు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళము అమర్చుకోవడం, తాళము వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే మీ దగ్గరలోని స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారము ఇవ్వడం, మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి. మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వేయడం మంచిది. నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటి గార్డులుగా నియమించుకోవాలి. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు. మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్ తో కవర్ చేయడం మంచిది. బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి లోపల మరియు బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది. మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిది.మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు. ఇంటిలోపల సిసి కెమెరాలు లు అమర్చు కొని కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో ఉంచండి. అల్మరా మరియు కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల క్రింద, అల్మరా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో, కప్ బోర్డ్స్ లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశం లో ఉంచడం మంచిది. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు. గుడికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోండి. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా యాచారం పోలీసు వాట్సాప్ నెంబర్ 8712662363 యాచారం సి ఐ,8712662377 ఎస్ఐ యాచారం కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ట్రాక్టర్ యజమానులు



పెబ్బేరు, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): గత ఐదు సంవత్సరాలుగా తోమాలపల్లి కి చెందిన అంజి, రామాపురం గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ గా కొనసాగుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా ఉండి, ప్రతి ఒక్కరి మన్ననలు పొంది ఈ రోజు అకాల మరణం చెందారు. అంజి కుటుంబానికి మానవతా దృక్పథంతో రామాపురం గ్రామ ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు, మిత్రులు అందరూ కలిసి రూ.31000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు.

## ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



- దూసరి ఆంజనేయులు గౌడ్

ఆలేరు, అక్టోబర్ 16తీన్మార్ న్యూస్): రానున్న ఎన్నికల్లో ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయామని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రంతో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైదం రాములు, సోమయ్య, ఏసి రెడ్డి మల్లారెడ్డి, మైదం మల్లేష్, యూత్ అధ్యక్షులు చెక్కిళ్ల ప్రశాంత్, రమేష్, క్రాంతి, సందీప్, సాయి, తదితరులు ఉన్నారు.

## పైళ్ళను భారీ మెజారిటీతో గెలిపించండి

- భువనగిరి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్ వ్యాఖ్య
- మూడవసారి అధికారంలోకి రాగానే నియోజకవర్గం బాధ్యత నాది
- బస్వపురం ప్రాజెక్ట్ ప్రారంభంతో మరల జిల్లా ప్రజల ముందుకు వస్తా....
- త్వరలో భువనగిరిలో ఐటి హబ్ ఏర్పాటుకు సీఎం కేసిఆర్ హామీ
- సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగుతాయి
- ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దు.....కేసిఆర్
- సమయం ఆసన్నమైంది......ఓటర్లు ఆలోచించండి






బ్యూరో చీఫ్, (తీన్మార్ న్యూస్):రాష్ట్రం లో జరుగనున్న శాసన సభ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ నీ తిరిగి గెలిపిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి కి కృషి చేస్తానని, బిఅర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భువనగిరి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన భువనగిరి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీ 24 గంటల విద్యుత్, రైతు బంధు పథకం, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అని అన్నారు. రైతుల మేలు కోసమే ధరణి పోర్టల్ తీసుకొచ్చాను అని, మూడు సంవత్సరాల కష్టం పడి అందరితో చర్చలు జరిపి, ఒప్పించి తీసుకొచ్చి, రైతుల పనులు, తప్పులు, దిద్దుబాట్లు, అన్ని రైతుల వేలిముద్రలు ఉంటే తప్ప సీఎం కుర్చీలో ఉన్న వారితో సహా మరోకరు అధికారం తో చేసే వీలు లేకుండా చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ వాళ్ళు ధరణి పోర్టల్ తీసి సముద్రంలో కలిపి, రద్దు చేస్తామంటున్నారు. అలా రద్దు చేయడం వల్ల తిరిగి రెవిన్యూ వ్యవస్థ మరల విఆర్వో ల నియామకం ఏర్పాటు అయి మొత్తం పైరవికరులు చేతుల్లోకి వెళ్తుందని సభలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తె 24 గంటల విద్యుత్, రైతు బంధు, పించన్ లు అనేక సంక్షేమ పథకాలు మేలు జరగకుండా చేసే ప్రభుత్వ కావాలా..... అన్ని తీసేసి అంధకారం లోకి నెట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా అని ప్రశ్నించారు. తెలంగాణ రాక ముందుకు భూముల ధరలు ఎలా ఉండేవి అని, ఇప్పుడు భూములకు రెక్కలు వచ్చాయని, బంగారు తెలంగాణ సాధించడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామని కెసిఆర్ అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఆలోచించి ప్రగతి ఎది ముఖ్యమో ఆ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. భువనగిరి నియోజక వర్గంలో సాగు, తాగు నీరు అందించడానికి లక్ష ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా బస్వపురం, గందమల్ల ప్రాజెక్ట్ ద్వారా మళ్ళించడం జరుగుతుందని, అట్టి పనులు అతి తొందరగా పూర్తి చేసి, ప్రారంభానికి జిల్లా ప్రజల ముందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి వరుసగా విజయాలు సాడింస్తున్నరని, మూడవ సారి యాభై వేల ఓట్ల మెజార్టీ తి గెలుస్తున్నడని, నేను చేయించిన అన్ని రకాల సర్వేలలో తేలిందని, సర్వేలే కాకుండా ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క ఓటరు అదే మెజార్టీ దిశగా పనిచేస్తూ గెలిపించాలని సూచించారు. రాష్ట్రం లో 93లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, ఇన్స్యూరెన్స్ బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే భువనగిరి జిల్లా కేంద్రంలో ఐటి పరిశ్రమ, ఐటి హబ్ లు, తదితర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, గొర్రెల మరియు మేకల పెంపకం దారుల సహకార యూనియన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు ఎవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, సింగల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, సిలువేరు మధు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, అక్టోబర్ 16 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డి ఎస్ వెంకన్న, ఆర్డీఓ కే. సత్తపాల్ రెడ్డి లతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (15) ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, ఏటీడీవో దేశిరం, పశు సంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సర్దార్ సింగ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రవళిక సూసైడ్.. కేటీఆర్ పై మండిపడ్డ మేడి ప్రియదర్శిని

నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణాలో కలకలం సృష్టించిన ప్రవళిక ఆత్మహత్యపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని మండిపడ్డారు. అనంతరం వారు మాట్లాడుతూప్రవళిక అసలు గ్రూప్స్ కు అప్లై చేసుకోలేదన్న కేటీఆర్ ఆమె గ్రూప్స్ 1,2,3,4 అప్లై చేసుకున్న ఆధారాలను చూసి మాట్లాడాలని అన్నారు. మంత్రి కేటీఆర్ఒక ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడినారని అన్నారు.

నెల రోజులలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న వేళ నిరుద్యోగుల ఓట్ల కోసం నిరుద్యోగుల చూపు మళ్ళించడానికి ఇలా మాట్లాడారని అన్నారు ఓట్ల కోసం ఇంత దిగజారడం ఒక టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రవళిక వ్యక్తిగతమైన చాటు బయట పెట్టడం ఎంతవరకు సమంజమని అన్నారు. గవర్నర్ తమిళ సై చేసిన వ్యాఖ్యలపై నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్స్ స్పందిస్తుంది, కల్వకుంట్ల కవిత పై చేసిన వ్యాఖ్యలకు స్టేట్ కమిషన్ ఫర్ ఉమెన్స్ స్పందిస్తుంది అదే ఒక సామాన్యురాలు ప్రవళిక మీద ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు



చేసిన కేటీఆర్ పోలీసు యంత్రాంగం మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇది కేవలం రాజకీయం చేయడం ఎలక్షన్ టైం లో మాకు ఎలాంటి హాని జరగకూడదంటే ఇలాంటి విషయం పక్కదో పట్టించాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగుల జీవితాలతో చెలగటం ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు గద్దపాటి రమేష్, మునుగోటి సత్తయ్య, శేఖర్, యోగి, కృష్ణ, జగపతి, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ టికెట్ ఇస్తే ఏమ్మెల్యేగా పొట్టి చేస్తా

## కెయూ విద్యార్థి నేత మంద నరేష్



భూపాలపల్లి, అక్టోబర్ 16 (తీన్మార్ న్యూస్): బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ ఏమ్మెల్యేగా అవకాశం కలిపిస్తే భూపాలపల్లి లేదా పరకాల నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మంద నరేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి రేగొండ మండలంలో విద్యార్థి నాయకుడు మంద నరేష్ మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రము కోసం భూపాలపల్లి పరకాల ప్రాంతం నుండి అనేకమంది విద్యార్థులతో కలిసి పోరాటం చేయడం జరిగిందనీ గుర్తు చేశారు ఉద్యమాసమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని కేసులు అయినా తెలంగాణా స్వరాష్ట్రము కోసం పోరాటం చేయడంతో పటు ఇప్పటి వరకు ఏబీఎస్ఎఫ్ నీలి జెండా పట్టుకొని గత 15సంత్సరాలుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్ననని జిల్లాలో ఎక్కడ విద్యార్థుల సమస్యలు ఉన్న వారికి మద్దత్తుగా ఉద్యమాన్ని చేస్తూ వారికీ అండగా ఉండటం జరుగుతుందనీ తెలిజేశారు అంబేద్కర్ ఫూలే కాన్షిరాం సావిత్రి భాయ్ ఫూలే ఆశయాసాధనకోసం బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడుతున్న నాకు బీఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా భూపాలపల్లి లేదా పరకాల నుండి అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే బరిలో ఉండి బీఆర్ఎస్ పార్టీనీ ఓడిస్తానని అన్నారు. భూపాలపల్లి పరకాల ప్రాంతంలో ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు సపోర్ట్ తో అందరిని ఏకం చేస్తూ బీఆర్ఎస్ చేస్తున్న మోసల గురించి ప్రజలకు తెలియజేస్తూ ముందుకు పోతనని అన్నారు భూపాలపల్లి పరకాలలో బీఆర్ఎస్ ఓటమే తన లక్ష్యం అని అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ టికెట్ కేటాయిస్తే పది వేయిల మందితో ప్రచారాన్ని ప్రారంభిస్తాను అని తెలియజేసారు. కాకతీయ యూనివర్సిటీ పర్యటనకు వచ్చిన బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కాకతీయ యూనివర్సిటీ నుండి బీఎస్పీ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తాను అని మీడియా సమావేశం మాట్లాడరని గుర్తు చేసారు. నాకు బీఎస్పీ టికెట్ కేటాయిస్తే విద్యార్థుల తల్లిదండ్రులు నిరుద్యోగ యువకులు ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతూ తెలియజేస్తారని అన్నారు. ఈ సమావేశంలో జగన్ సురేష్ గణేష్ రమాకాంత్ రాజేష్ కిరణ్ సాయి రవితేజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంద సంవత్సరాల అభివృద్ధి కేవలం నాలుగు సంవత్సరాలలోపే పూర్తి

- వనపర్తిని విద్యపర్తిగా మార్చిన జననేత నిరంజన్ రెడ్డి
- నాడు తెలంగాణ కోసం, నేడు వనపర్తి అభివృద్ధి కోసం పోరాడుతున్న నేత
- జనం మెచ్చిన జననేత జయహో
- బిఆర్ఎస్ నాయకులు నరేష్ రాజు

వనపర్తి టౌన్, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ వచ్చిన తర్వాత, నీళ్ల నిరంజన్ రెడ్డి పట్టుదలతో వనపర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధికి నోచుకుంది అని బీఆర్ఎస్ నాయకులు నరేష్ రాజ్ తెలిపారు. గతంలో అసమర్థుల పరిపాలన వలన వనపర్తి ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదు గతంలో చూసుకున్నట్లు డాక్టర్ విద్యను అభ్యసించాలంటే బయట దేశాలకు కానీ, రాష్ట్రాలకు కానీ, వెళ్ళవలసి వస్తుండే, కానీ ఇప్పుడు నీళ్ల నిరంజన్ రెడ్డి గెలిచిన నాలుగు సంవత్సరాల లోపు వనపర్తి నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ తో పాటు అనేక కాలేజీలు తీసుకు వచ్చారు. అంతేకాకుండా వనపర్తిని అభివృద్ధి చేయడంలో ఎంతో కష్టపడి అభివృద్ధి చేసి చూపిన నాయకుడు నిరంజన్ రెడ్డి అంటూ నరేష్ రాజ్ పేర్కొన్నారు.



# గుట్ట ఎంపిడిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సమావేశం






భువనగిరి, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): సోమవారం నాడు ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి యాదగిరిగుట్ట మండల పరిధిలోని, సెక్టరల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవెల్ అధికారులతో యాదగిరిగుట్ట ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితా పై వచ్చు క్లెయిమ్స్, ఆబ్జెక్షన్ లు మొదలగునవి నిబంధనల ననుసరించి నిర్ణీత వ్యవధిలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పోలింగ్ బూత్ లలో అవసరమైన కనీస సౌకర్యాలు, అదనపు సౌకర్యాలు ముందే సమకూర్చు కోవాలని, ఎన్నికల సంఘం వారి నిబంధనల ననుసరించి, అన్ని స్థాయిలలోని సిబ్బంది ఎలాంటి లోపాలు లేకుండా తమ విధులు నిర్వర్తించి ఎన్నికలు సజావుగా పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ప్రభాకర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి ఆలయంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు


సిద్దిపేట, అక్టోబర్ 16 (తీన్మార్ న్యూస్): సిద్దిపేట జిల్లా కలకుంటా కాలనీలోని అష్ట లక్ష్మీ ఆలయంలో అక్టోబర్ 15 నుండి తేదీ 23 వరకు ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారు శ్రీ బలా త్రిపుర సుందరీ దేవి అలంకరలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి మరియూ అష్టలక్ష్మీ అమ్మవార్లకి అభిషేకము నిర్వహించిన తదుపరి అమ్మవారి అలంకారము, కలశ స్థాపన, చతుర్షష్ఠీ, శ్రీ చక్ర నవావర్ణ పూజ, కుంకుమార్చన నిర్వహించి, చండి హెూముహెూపూజలు నిర్వహించారు.దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు మరియు అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఓడి బియ్యం సమర్పించుకున్నారని ఆలయ ప్రధాన అర్చకులు కృపాకర్చార్యులు మరియు వెంకటాచార్యులు తెలిపారు. ఈ రోజు చండీ హెూమంలో గుండల్కర్ రామభద్రా మనసా, విక్రమాదిత్య తదితరులు పాల్గొన్నారని తెలిపారు. ఆలయ నిర్వహకులు జి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేవి శరణ్ నవరాత్రులు సందర్భంగా అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో చండీ హెూమాలు మరియు సామూహిక శ్రీ చక్ర సహిత కుంకుమార్చనలు మరియు



ప్రతీ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పాత్రులు కాగలరని తెలిపారు.

# చిన్నా రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ఇస్తే రెబెల్ గా పోటీ చేస్తా

- మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



వనపర్తి టౌన్, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో నిర్వహించిన దేవి నవరాత్రుల సందర్భంగా పూజలో పాల్గొన్న రాజా కృష్ణ దేవరావు ను ఐక్యవేదిక సన్మానించారు. సన్మానం అనంతరం ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెట్టిన ప్రెస్మీట్లో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు గురించి వివరిస్తూ సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ను కించపరిచే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఈ వయసులో సీటు కావాల్సి వచ్చిందా (చచ్చే వయసులో) అంటూ ఆయనను తీవ్రంగా అవమానపరిచారు. మరి అదే వయసులో ఉన్న చిన్నారెడ్డి నీ బాహుబలి అంటూ నిన్న కితాబు ఇస్తూ అతనికి టికెట్ రెండవ లిస్టులో ఇస్తామంటూ నీవు పొగడటం దేనికి సంకేతమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీసీలను అణగదొక్కడానికి నీవు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు ఈ చర్యలతో తేటతెల్లం అయింది.

అందుకే చిన్నా రెడ్డి కి టికెట్ ఇస్తే వనపర్తి లో ఐక్యవేదిక అధ్యక్షునిగా ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేస్తానని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు. అయ్యా రేవంత్ రెడ్డి ఉదయపూర్ డిక్లరేషన్లో బీసీలకు 50% అంటూ ప్రకటించింది అధిష్టానం. నీవు వచ్చాక, దాన్ని ప్రతి పార్లమెంట్కు రెండు సీట్లు అంటూ 34 సీట్లకు మల్లికార్జున కార్గే ద్వారా ప్రకటన ఇప్పించావు, కానీ ఇప్పుడు బీసీల సీట్లు అమ్ముకుంటూ, గెలవనిచోట సీట్లు ఎందుకు ఇప్పిస్తున్నావు, బీసీలకు 40 సీట్లు ఇవ్వకుంటే బీసీలు అంతా ఏకమై బొంద పెడతారు. ఇకనుండి బీసీలపై అనుచిత వాక్యలు చేస్తే నీకు బీసీలు ఓట్లు వేయరని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ హెచ్చరించారు.

# మనం చేసిన మంచిని ప్రచారం చేద్దాం

- బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం
- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొడుదాం
- సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్ విప్






హన్మకొండ, అక్టోబర్ 16 (తీన్మార్ న్యూస్): మనం చేసిన మంచిని ప్రచారం చేద్దాం, బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎస్వీ ఫంక్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్, రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా పటిష్టానికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని అన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఎన్నికల సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్పై ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం సాగించిన పోరాటం, తెలంగాణ సాధించాక చేసిన మంచిని లబ్ధిదారులకు, ప్రజలకు వివరించాలని సూచించారు. అదే సమయంలో ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలని అన్నారు. అన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని సోషల్ మీడియా వారియర్స్ను కోరారు. సోషల్ మీడియా వారియర్స్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా పని చేయాలని అన్నారు. సోషల్ మీడియా వారియర్స్గా పని చేస్తున్న వారికి కృషికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిట్యాల మండల బిఎస్పీ పార్టీ అధ్యక్షులు గా జోగు శేఖర్


చిట్యాల,అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): మండల బిఎస్పీ పార్టీ అధ్యక్షులు గా తాళ్ల వెల్లంల గ్రామానికి చెందినటువంటి జోగు శేఖర్ ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. విద్యావంతుడు బహుజన వాదం పట్ల ఆసక్తి ఉండటం వల్ల శేఖర్ ను నియమించామని నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు జోగు శేఖర్ మాట్లాడుతూ మండల నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని కి నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. శక్తి మేరకు చిట్యాల మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నకిరేకల్ లో నీలి జెండా ఎగిరే విధంగా శక్తివంచను లేకుండా పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ శాఖ బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.




# వైఎస్ఆర్ టిపి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమెల్యే అభ్యర్థిగా దరఖాస్తు

- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గం సభ్యులు తాళ్ళ అఖిలేష్ గౌడ్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎమెల్యే అభ్యర్థిత్వానికి లోటస్ పాండ్ పార్టీ కార్యాయంలో పార్టీ ముఖ్యనేతలకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గం సభ్యులు తాళ్ళ అఖిలేష్ గౌడ్ అందజేసారు. ఈ సందర్భంగా తాళ్ళ అఖిలేష్ గౌడ్ మాట్లాడుతూ షర్మిల అక్క ధరఖాస్తు పరిగణలోకి తీసుకొని టికెట్ ఇస్తే అత్యదిక మెజారిటీతో ఇబ్రహీంపట్నం నియోజక



వర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జెండా ఎగరేస్థామని అన్నారు. ఇబ్రహీంపట్నం కైవసం చేసుకొని షర్మిల అక్క ని తెలంగాణ ముఖ్యమంత్రి చేసుకుంటామని తాళ్ళ అఖిలేష్ గౌడ్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కో-ఆర్డినేటర్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుర్జని సుమన్ గౌడ్, ఎల్బి నగర్ వైఎస్ఆర్ టీపీ నాయకులు శంకర్, యువజన విభాగం నాయకులు బొమ్మనామోని పవన్ ముదిరాజ్, సిద్దు గౌడ్, రాఘవేందర్ ముదిరాజ్ సందీప్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# “రైతునేస్తం” ఏడిఏ విజయచంద్ర





పాలేరు, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): గత 26ఏళ్లుగా వ్యవసాయ విస్తరణ అధికారిగా అనేక మంది రైతులకు సేవలు అందిస్తూ ఖమ్మం, వరంగల్ జిల్లా రైతులకు సుపరిచితులు విజయచంద్ర రైతులకు సేవలు అందిస్తూ వారి జీవన ప్రగతికి బాటలు వేశారు. అయన సేవలను గుర్తించి ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా 7 సార్లు ఉత్తమ అధికారిగా పురస్కారాలు అందుకున్నారు. కాలానికి అనుగుణంగా “స్వర్ణ విజయచంద్ర” పేరుతో యుట్యూబ్ ఛానల్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పంట పొలాలకు అచరించెలా రైతులకు అవగాహన కల్పింస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం డివిజన్ సహాయ సంచాలకుడిగా పని చేస్తూ నిత్యం పంట పొలాలను సందర్శిస్తూ అవసరాలకు దీటుగా వ్యవసాయ శాఖను నడిపిస్తూ, రైతులకు కొండంత అండగా ఉంటున్న ఎస్.విజయచంద్రను అభినందిస్తూ వారి సేవలను గుర్తించి రైతు నేస్తం, ముప్పవరం ఫౌండేషన్ సంయుక్తంగా అవార్డును ప్రదానం చేశారు.

# ఫ్రెండ్స్ యూత్ అద్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

**– ప్రారంభించిన జోగు.సరోజనమ్మ పిచ్చిరెడ్డి**



గరిడేపల్లి, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి జోగి సరోజనమ్మ పిచ్చిరెడ్డి, ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ. క్రీడలు మానవుడికి శారీరకంగా ఆరోగ్యంగా చాలా అవసరం క్రీడలు యువత రాష్ట్రానికి దేశానికి ద్వారా మంచి పేరు ప్రతిష్టలు రావాలని కోరారు. ఈ కార్యక్రమములో జోగు అరవిందరెడ్డి, చామకూరి అంజి, రామ్ సైదులు, పిచ్చయ్య, రమేష్, సామ్రాట్, వెంకన్న, సైదులు, శ్రీను, పకీర, రఫీ, రవి, కార్తీక్, బాబు, నిత్యానందం, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఎన్నిక

- కమిటీ నియామక కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు
- రాష్ట్ర కమిటీ ఆదేశాలనుసారం, జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ప్రకటన
- నియామక పత్రాలు అందజేత









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ అదేశాలనుసారం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్ ల అధ్వర్యంలో రామన్నపేట మండల కమిటీ నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు హాజరై నూతన కమిటీని నియమిస్తూ, నియామక పత్రం అందజేశారు. రామన్నపేట మండల అధ్యక్షులు గా సుర్వి హరిబాబు గౌడ్, ఉపాధ్యక్షులుగా కొండ శేఖర్ గౌడ్, బాలగోని కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లాగొని యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కోనూరు సుధాకర్ గౌడ్, లను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ముందుగా మాపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకి ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న రోజుల్లో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల, ప్రభుత్వ పథకాల అమలులో జరుగుతున్న అన్యాయాల మీద, కుల సమస్యల మీద పోరాడుతూ, గౌడులకి ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్క గౌడ సోదరులు కులం కోసం, కుటుంబం కోసం కొంత సమయం కేటాయించి, మన సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుర్వి సత్యం గౌడ్, సుర్వి బాలరాజు గౌడ్, సుర్వి రమేష్ గౌడ్, గుండాల నరసింహా గౌడ్, గుండాల సత్తయ్య గౌడ్, ఎర్ర సత్తయ్య గౌడ్, ఎర్ర మలింగం గౌడ్, గంగాపురం వెంకటేష్ గౌడ్, బానపల్లి బాలరాజు గౌడ్, విరమల్ల వెంకటేష్ గౌడ్, కోనూరు సుదర్శన్ గౌడ్, కోనూరు శ్రవణ్ గౌడ్, కోనూరు రమేష్ గౌడ్, కోనూరు నరసింహా గౌడ్, పబ్బు ధనంజయ గౌడ్, బాలగోని మల్లయ్య గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, గోపగోని మీనయ్య గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, చెరుకు శివరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ గుంతలు.. వాహనదారుల తిప్పలు



ఆదిలాబాద్ :నేతాజీచౌక్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తవ్వినపుడు ఏర్పడిన గుంత. ఏడాదవుతున్నా ఇప్పటిదాకా మరమ్మతు చేయక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలకు మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. బాగున్న బీటీ, సీసీ రోడ్లు పాడై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయాలని స్థానిక కౌన్సిలర్ల నుంచి అధికారులకు ఫిర్యాదులు వస్తున్నాయి. మిషన్ భగీరథ పనులను ప్రజారోగ్య ఇంజినీరింగ్ శాఖ చేపడుతుండటంతో మరమ్మతులను సైతం వారే చేపట్టాల్సి ఉంది. గతంలో ఈ పనులు చేపట్టిన గుత్తేదారు మరమ్మతులు చేయకుండా చేతులెత్తేశారు. రెండేళ్లుగా భగీరథ గుంతలతో పట్టణవాసులు నానా తిప్పలు పడుతున్నారు. పట్టణంలో ప్రతి ఇంటికి శుద్ధ జలం సరఫరా చేసేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పనులను పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షిస్తోంది.

2016లో పనులు దక్కించుకున్న గుత్తేదారు పట్టణ అంతర్గత రహదారులను తవ్వి పైప్‌లైన్ వేశారు. బల్దియా యంత్రాంగం పైనుంచి రోడ్లు వేశారు. పైప్‌లైన్ పనుల్లో సాంకేతిక లోపాలు, లీకేజీ సమస్యలు, ట్రయల్ రన్‌పేరుతో బాగున్న రోడ్లను మళ్లీ తవ్వాల్సి రావడంతో ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. వాస్తవానికి గుంతలకు మరమ్మతులు చేయాల్సిన బాధ్యత గుత్తేదారుదే. రహదారులపై గుంతల కారణంగా పట్టణవాసులు ఇబ్బందులు పడుతుండడంతో గతేడాది బల్దియా యంత్రాంగం సొంతనిధులతో మరమ్మతులు చేయాలని నిర్ణయించిం ది. ఇందుకోసం రోడ్డు కటింగ్ ఛార్జీలను రూ.80 లక్షలు వెచ్చించింది. ప్రజారోగ్య ఇంజినీరింగ్ శాఖ వారే చేయాల్సిన పనులకు బల్దియా నిధులు వెచ్చించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆ పనులు నిలిచిపోయాయి. మరమ్మతులు చేయాలని కౌన్సిలర్లు పదేపదే బల్దియా అధికారులకు చెప్పడం, వారు పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకుపోతున్నా పనులు మాత్రం జరగడం లేదు.

# అందని సాయం.. అన్నదాతల అయోమయం



ఆదిలాబాద్ :పట్టా పాసుపుస్తకం పొందిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చేర్చకపోవడం, నిబంధనల మేరకు కొంత మంది రైతుల పేర్లను తొలగించడంతో పీఎం కిసాన్ యోజన కింద సాయం పొందే రైతుల సంఖ్య తగ్గిపోతోంది. రైతుబంధు పథకం మాదిరిగానే.. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో రూ.6 వేలు పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాల్లో జమచేస్తోంది. జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ యోజన కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. ఎందుకు రావడం లేదనే వివరాలను మండల, జిల్లా స్థాయిలో చెప్పేవారే లేరు. ఇలాచాలా మంది రైతులు డబ్బులు జవకాక ఆందోళన చెందు తున్నారు.కేంద్ర ప్రభుత్వం 2018 ఫిబ్రవరి1న పీఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 13 దఫాలుగా రైతులకు సాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా పట్టా పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు కాకుండా కొన్ని నిబంధనల మేరకు పీఎం కిసాన్ నిధులు జమ అవుతున్నాయి. గతేడాది కొత్తగా పథకం కింద నగదు పొందాలంటే ప్రతి రైతు ఈకేవైసీని చేసుకోవాలని సూచించింది. ఇందుకు మూడు నెలలు గడువు ఇచ్చింది. అవగాహన లేని రైతులు కొంత మంది ఇప్పటి వరకు ఈకేవైసీని సమర్పించలేదు. 90 శాతం పూర్తి చేసుకున్నా.. కొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఖాతాల్లో కాకుండా కుటుంబీకుల ఖాతాల్లో జమ కాగా, మరి కొంత మందికి జమ చేసినట్లుగా సంక్షిప్త సందేశం వచ్చినా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కాలేదు. ఈ విషయమై ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉంది. కొత్తగా పట్టాపాసు పుస్తకాలను తీసుకున్న రైతులు 10 వేల మందికి పైగా ఉన్నారని అధికారులు అంటున్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళితే మేలు జరుగుతుందనే అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈకేవైసీ చేసుకోవడంతో నిబంధనల ప్రకారంగా అనర్హుల సంఖ్య మాత్రమేతగ్గిందని అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే పీఎంకిసాన్ నిధులు జమ చేయడంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు అమలు చేస్తోంది. బ్యాంకు ఖాతాలకు ఆధార్అనుసం ధానం లేని రైతుల ఖాతాల్లో నిధులు జమ కాలేదు. ఆదాయం పన్ను చెల్లించే వారినిపథకంలో నుంచి తొలగించారు. రేషన్‌కార్డుల ప్రకారంగా కుటుంబంలో ఒక్కరికే పథకాన్ని అమలు చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నెలకు రూ.10 వేల కంటే అధికంగా పింఛను తీసుకునేవాళ్లని క్రమంగా తొలగిస్తున్నారు. నిబంధనల మేరకు అనర్హులను గుర్తిస్తూ పథకం నుంచి తొలగిస్తుండ టంతో లబ్ధిదారుల సంఖ్య తగ్గుతోందని అధికారులు అంటున్నారు.

## అలా తీసుకొని.. ఇలా అమ్మేస్తున్నారు..
# చౌకధరల దుకాణాల ఎదుటే దళారుల కొనుగోలు



మంచిర్యాల :రేషన్ కార్డులో ఒక్కో లబ్ధిదారునికి ప్రస్తుతం ప్రభుత్వం 5 కిలోల చొప్పున నలుగురు ఉంటే 20 కిలోలు ఇస్తున్నారు. ఆ బియ్యం తీసుకున్న లబ్ధిదారుడు చౌకధరల దుకాణం వద్ద సిద్ధంగా ఉన్న దళారులకు కిలోకు రూ.12 చొప్పున అమ్ముతున్నారు. ఆ దళారీ బియ్యం కొనుగోలు చేసి ఇలా ఆటోలో తీసుకొస్తున్నారు. జిల్లాలో రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇప్పటివరకు లబ్ధిదారులు రేషన్ బియ్యం తీసుకుని ఇంటికి వెళ్లిన తర్వాత దళారులకు అమ్ముకునే వారు. ఆ బియ్యాన్ని వారు మహారాష్ట్రకు తరలించి అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకునేవారు. తాజాగా రేషన్ దుకాణాలు తెరిసే సరికే దళారులు అక్కడ సిద్ధంగా ఉంటున్నారు. లబ్ధిదారులు తీసుకున్న వెంటనే అక్కడే దళారులకు అమ్ముతున్నారు. ఇంకొన్నిచోట్ల ఆ బియ్యాన్ని డీలర్లే కొని లబ్ధిదారులకు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.జిల్లాలో పౌరసరఫరాల శాఖ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేక రేషన్ బియ్యం బహిరంగంగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ప్రతి నెల మండల గిడ్డంగుల నుంచి రేషన్ దుకాణాలకు పంపించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. వీటిని ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోపు ఒక్క రూపాయికి కిలో చొప్పున లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయాలి. గత కొన్ని నెలలుగా బియ్యం ఆలస్యంగా సరఫరా చేయడంతో ప్రతి నెల గడువు పొడిగిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు రేషన్ డీలర్లు దళారులకు అండగానిలుస్తున్నారు. లబ్ధిదారులు కొనుగోలు చేసిన బియ్యం ఆ దుకాణం ముందే దళారులకు రూ.12కి కిలో చొప్పున అమ్ముతున్నారు. కొందరు డీలర్లు ఇప్పుడు అక్రమ బియ్యం దందా చేస్తున్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యానికి బదులు, డీలర్లే రూ.8కిలో చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఆ డబ్బులను లబ్ధిదారు లకు ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. మరికొందరు బియ్యంకు బదులు నిత్యావసర సరకులు ఇస్తున్నారు. ఆ బియ్యాన్ని డీలర్లు మళ్లీ దళారులకు రూ.15కు కిలో చొప్పున అమ్ముకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

తూకం వేసిన తర్వాతనే వేలిముద్ర వేస్తే ఈ-పాస్ యంత్రం నుంచి రశీదు వస్తుంది. డీలర్లు బియ్యంతో తూకం వేయకుండా బాట్ల బరువు పెట్టి వేలిముద్రలు తీసుకుంటున్నారు. డీలర్లకు ప్రభుత్వం ఇచ్చే కమీషన్ కంటే, బియ్యం అక్రమ దందాతో ఆదాయం పెంచుకుంటున్నారు.


జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మంచిర్యాలలో మరికొంతమంది దళారులు రేషన్ దుకాణాల ముందు కొనుగోలు చేసిన బియ్యం ద్విచక్ర వాహనాలపై ఓ రహస్య స్థలానికి తరలిస్తున్నారు. ఎక్కువబియ్యం ఒకేసారి తీసుకెళ్తే అధికారులు పట్టుకుంటారనే ఉద్దేశంలో ఇలా రెండు మూడు బస్తాలు తరలిస్తున్నారు.

# అక్కరకు రాని ఆరోగ్య ఉపకేంద్రాలు!




ఆసిఫాబాద్: పల్లె ప్రాంతవాసులకు మెరుగైన వైద్యం అందిస్తారనే ఆశయం నెరవేరడంలేదు. గ్రామీణ ప్రాంత ఆసుపత్రులపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్నా.. ఆశించినస్థాయిలో వైద్యం సేవలందడంలేదు. అయిదారేళ్ల కిందట నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలు నేటికీ నిరుపయోగంగా ఉండి క్రమంగా శిథిలావస్థకు చేరుకోవడమే దీనికి నిదర్శనం. ఈ కేంద్రాలు ప్రజలకు ఏనాడూ అక్కరకు రాలేదు. జిల్లాకు రెండేళ్ల క్రితం కొత్తగా 39 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు కాగా.. 26 ఉపకేంద్రాల పనులు పూర్తయ్యాయి. కొత్తవి సైతం ప్రారంభానికి నోచుకోలేకపోతున్నాయి. పల్లె దవాఖానాలుగా మార్చినా, సిబ్బందిని నియమించకపోవడంతో ఈ భవనాల కోసం వెచ్చించిన రూ.కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారాయి. జ్వరాలు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలోనైనా తగిన సిబ్బంది, వైద్యులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 108 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. కాగజ్‌నగర్‌లో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా.. 46 మంది వైద్యులు అవసరం కాగా, 24 ఖాళీలు ఉన్నాయి. ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చారు. ఇంతకు ముందు నిర్మించి రంగులు వేసి ప్రారంభించకుండా ఉన్న వాటికి, మళ్లీ రంగులు వేసి నిధుల దుబారాకు తెర తీశారు. ఇంత చేసినా.. ఇక్కడ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించకపోవడంతో.. చిన్నపాటి రోగాలకు సైతం సుదూరంలో ఉన్న మండల కేంద్రాలు, పట్టణాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. ఇవి అందుబాటులో వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందే వీలవుతుంది.ఇదీ పరిస్థితి.. జైనూర్, సిర్పూర్(యు), లి ంగాపూర్ మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు.

# లక్షల లీటర్ల శుద్ధ జలం వృథా



కరీంనగర్ :ఎస్ఆర్ఆర్ కళాశాల ఎదురుగా బ్యాంకు కాలనీకి వెళ్ల కూడలిలో పైపులైను వాల్వ్ ఉంది. ఇటీవల మరమ్మతులు చేసినా ఎప్పటిలాగే శుద్ధి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. ఆ ప్రాంతంలో బురద మయంగా మారుతుండటంతో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం.. ఆపై జలం అవసరాలు పెరిగిపోవడం.. ప్రతి ఒక్కరూ నల్లా నీరు ఎప్పుడు వస్తుందా అని ఎదిరి చూస్తుండగా.. పైపులైన్ల లీకేజీలు.. వాల్వుల దగ్గర బయటకు వస్తున్న శుద్ధజలంతో.. లక్షల లీటర్ల నీరు వృథా అవుతోంది. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లు ఉండగా అత్యధిక శాతం కాలనీలకు శుద్ధి నీరే పంపిణీ చేస్తున్నారు. గతంలో రోజు విడిచి రోజు వచ్చే నల్లా నీరు ప్రస్తుతం రోజు వస్తుండటంతో నగరవాసులకు నీటి సమస్యనే లేదు. విలీన కాలనీల్లో కొన్నింటికి నగరం నుంచే తాగునీరు పంపిణీ అవుతుండగా మిగతా ప్రాంతాలకు మిషన్ భగీరథ, స్థానికంగా ఉన్న బోరు, బావుల నీటిని సరఫరా చేస్తున్నారు. నల్లా నీర ఒక రోజు రాకపోయినా ఆయా ప్రాం తవాసులు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. పాత నగరంలో బోరు, బావులు లేకపోవడంతో అన్ని అవసరాలకు ఈ నీరే అధికంగా వాడుతున్నారు.. అంతరాయం లేకుండా సరఫరా చేయాల్సి ఉండగా ఈ మధ్య మరమ్మతుల పేరిట నిలిపి వేస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. నగరంలోని కాపువాడ, ఆమేర్‌నగర్, మారుతీనగర్, పాతబజారు, బోయవాడ, అహ్మద్‌పుర, భగత్‌నగర్, కశ్మీర్‌గడ్డ, గోదాంగడ్డ, రాంనగర్, సప్తగిరికాలనీ, శివనగర్, అంబేడ్కర్‌నగర్, మంచిర్యాల చౌరస్తా, హౌసింగ్‌బోర్డుకాలనీ, సిక్కువాడీ, దోబీవాడ, కట్టరాంపూర్, కోతిరాంపూర్, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్, మంకమ్మతోట, విద్యానగర్, ఖాన్‌పుర, హుస్సేనీపుర, అశోక్‌నగర్, బ్యాంకుకాలనీ, మెహర్‌నగర్, సుభాష్‌నగర్, సవారన్‌వీధి, వావిలాలపల్లి తదితర ప్రాంతాల్లో వాల్వుల లీకేజీలు అధికంగా ఉన్నాయి. అందులో నీరు నిలిచి ఉండటంతో తిరిగి పైపులైన్లకు వెళ్తోందని అంటున్నారు. ప్రధాన రహదారులపై పైపులు పగిలి నీరంతా రోడ్లపై ప్రవహిస్తుండగా మరమ్మతులు చేయడంలో జాప్యం చేస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో స్మార్ట్‌సిటీ రహదారులు నిర్మిస్తున్నారు. వేసిన రోడ్లు భవిష్యత్తులో పగులకొట్టకుండా ఉండేందుకు కొత్తగా హెచ్‌డీపీఈ పైపులు వేస్తున్నారు.

# పనుల్లో జాప్యం.. రైతులకు శాపం

పరిగి:ఈ ప్రాంతం రైతుల జీవనాడి జయమంగళి నది. 32 ఏళ్ల తరవాత గత ఏడాది వరద నీటితో ఉప్పొంగి ప్రవహించింది. కాలువ గట్లు అక్కడక్కడ కోతకు గురయ్యాయి. కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా కొరిటెగెర తాలూకా దేవరాయన దుర్గ కొండల్లో పుట్టిన నది ఆ రాష్ట్రంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహించి చెర్లోపల్లి వద్ద పరిగి మండలంలోకి ప్రవేశిస్తోంది. వరద నీటిని పరిగి చెరువుకు మళ్లించేందుకు శ్రీరంగరాజుపల్లి సమీపంలో నదికి అడ్డంగా ఏడు షట్టర్ గేట్లను ఎన్నో ఏళ్ల కిందట నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మించారు. ఆలనాపాలన లేక పోవడంతో రెండు గేట్లు పనిచేయడం లేదు. చెరువుకు వరద ఎక్కువైతే గేట్లు మూసి వేయాలంటే అవస్థ పడాల్సిందే. వరద నీటి ప్రవాహంతో గేట్లకు రెండు వైపులా ఉన్న రాతి, సిమెంట్ బెడ్డింగ్ కోతకు గురైంది. బెడ్డింగ్ రాళ్లు కొట్టుకుపోయాయి. మరో సారి వరద వస్తే గేట్లు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద నీటిపైనే పరిగి, రొద్దం మండలాల్లోని చెరువులు ఆధారపడి ఉన్నాయి. వీటి పరిధిలో 3,700 ఎకరాలకు పైబడిన సాగు భూమి ఉంది. ఈ వేసవిలోపు షట్టర్ గేట్లతో పాటు, దెబ్బతిన్న రాతి బెడ్డింగ్ పనులు సత్వరమే పూర్తి



చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.లి ఈ విషయంపై నీటిపారుదలశాఖ ఏఈ లక్ష్మీనారాయణ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 2019లో జైకా నిధులు రూ.16 కోట్ల వ్యయంతో పీకేపీ ప్రాజెక్టుతో పాటు కుడి, ఎడమ కాలువల పునరుద్ధరణతో పరిగి చెరువుకు నీరందించే కాలువలు, షట్టర్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కరోనా తదితర కారణాలతో పనులు చేపట్టడంలో జాప్యం జరిగిందని పేర్కొన్నారు. రూ.20 లక్షల వ్యయంతో కోతకు గురైన సిమెంట్, రాతి బెడ్డింగ్ పనులు పూర్తి చేయిస్తామని వెల్లడించారు.

# కళాశాలలకు నాక్ గుర్తింపు తప్పనిసరి



శ్రీకాకుళం ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలకు నాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గుర్తింపు తప్పనిసరి అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహనరావు అన్నారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలన్నీ ఏడాదిలోగా నాక్ అక్రిడిడేషన్ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్ నాక్ గుర్తింపు సాధించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల సాధన కోసం మాత్రమే నాక్‌కు వెళ్లొద్దని హితవు పలికారు విద్యార్థులకు మెరుగైన సేవలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ప్రమాణాలు పాటించి జాతీయస్థాయిలో అత్యుత్తమ విద్యాసంస్థగా కళాశాలను నిలబెట్టేందుకు నాక్ గుర్తింపు అవసరమన్నారు. నాక్ గుర్తింపునకు 2017 వరకు ఒక పద్ధతి ఉండేదని, ఆ తర్వాత నాక్ గుర్తింపు ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులు చేసిందన్నారు. నాక్ గుర్తింపునకు రూ.3.5 లక్షలను ఫీజు రూపంలో చెల్లించాలన్నారు. కళశాలల సౌకర్యార్థం 45 రోజుల్లో నాక్ గుర్తింపునకు ఎలా సన్నద్ధం కావాలో ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలు రూపొందించిందని తెలిపారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్.ఎ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించిన సమావేశంలో ఆర్ట్స్, కామర్స్, లా ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదరుభాస్కర్, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.స్వప్నవాహిని, పలు కళాశాలలకు చెందిన కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



నక్కపల్లి:చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి సూచించారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం వద్ద పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎంపిక చేసిన మోడల్ పంచాయతీలు గోలుగొండ, కోటవురట్ల, నర్సీపట్నం, నాతవరం, నక్కపల్లి మండలాల నుండి రెండేసి పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది కు చెత్త నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిరీషా రాణి మాట్లాడుతూ, ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను వేయకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ జీవన విధానంలో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్‌గా తయారు చేయాలని సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

సంపద కేంద్రాల జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, చెత్త సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి డస్ట్ బిన్‌లు అందజేసి, వాటిలో తడి, పొడి చెత్త వేరు వేరుగా వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ మూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, సర్పంచ్ జయ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆయా మండలాలకు సంబంధించి సర్పంచ్ లు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎవరికీ పట్టని రహదార్ల మరమ్మతులు

చిలకలూరిపేట : ఆ మార్గాల్లో ప్రయాణించి గమ్యస్థానానికి చేరడం ఏమోగాని ఒళ్లు మాత్రం హూనమవుతోందని, వాహనాలూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదార్లు వాపోతున్నారు సాధారణ రోజుల్లో దుమ్ము కొట్టుకుంటుంటే, వానాకాలంలో రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నారు. అయినా ఈ రోడ్లను బాగుచేయించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు మనసొప్పడం లేదు. యోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణానికి చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి రాకపోకలు సాగుతుంతాయి. రైతులు తమ పంటలను అమ్ముకోవాలన్నా, దాచుకోవాలన్నా మార్కెట్, కోల్డ్ స్టోరేజీలకు చిలకలూరిపేటవైపు రావాల్సి ఉంటుంది. అయితే రహదార్లు సరిగా లేక పంట రవాణా ఇబ్బందిగా ఉంటోంది. ఈ ఇబ్బందులు పడలేని అనేకమంది తమ పంటను పొలాల వద్దే తక్కువ ధరకు అమ్ముకుంటు న్న సందర్భాలూ ఉన్నాయి. చిలకలూరిపేట నుంచి ఉప్పుమాగులూరు మీదుగా కోటావారిపాలెం వద్ద అద్దంకి నరసరావుపేట మార్గంలో కలిసే రోడ్లు, చిలకలూరిపేట పట్టణం నుండి ఇంజనంపాడు, మురికిపూడి, కోటప్పకొండ, గోవిందపురం, అప్పాపురం, నాదెండ్ల తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదార్లతోపాటు లింకురోడ్లు అధ్వానంగా




తయారయ్యాయి. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పరిధిలోని ఈ రహదార్లన్నీ వానొస్తే ఆయా రోడ్లపైన ఉన్న గుంతల్లో నీరు నిలిచి ప్రయాణం కష్టతరమవుతోంది. చిలకలూరిపేట నుండి కోటప్పకొండకు వెళ్లే మార్గానికి మూణ్ణెల్ల కిందట పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు మరమ్మతులు చేయించినా వర్షాలకు దెబ్బతిని రహదారి దుస్థితి పూర్వ స్థితికే వచ్చింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ దుస్థితిపై దృష్టి పెట్టాలని రహదార్లను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. సాధారణ రాకపోకలతోపాటు రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి, రవాణా చేసుకోవడానికీ ఉపయుక్తమని చెబుతున్నారు.

# చిరుధాన్యాల పంటలకు ప్రణాళిక

వరంగల్, : జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు సమాయత్తమవుతున్నారు. తొలుత 508 ఎకరాల్లో సాగు చేయడానికి యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. సబ్సిడీపై చిరుధాన్యాల విత్తనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2023ని ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన దరిమిలా జనవరి నుంచి చిరుధాన్యాల పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రణాళిక తయారు చేశారు. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, అండుకొర్రలు, అరికెలు, సామలు, వరిగెలు, ఊదల పంట సాగు ప్రతిపాదనలు పరిశీలించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉషాదయాల్ వ్యవసాయశాఖ అధికారులతో సమావేశమై ఏ పంటను ఎన్ని ఎకరాల్లో సాగు చేయాలనే అంశంపై చర్చించారు. అన్ని స్థాయిల అధికారులతో మాట్లాడిన తర్వాత సాగు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, సామలు, వరిగెలు, ఊదలు తదితర చిరుధాన్యాల పంటల సాగులో రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రైతులకు యాభై శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సాగుకు పదిహేడు క్వింటాళ్లు అవసరమని వ్యవసాయశాఖ



అధికారులు ప్రభుత్వానికి పంపిన యాక్షన్ ప్లాన్‌లో పేర్కొన్నారు. తొలి విడత 508ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయడానికి విత్తనాలు కేటాయించాలని, వీటితో రైతుల క్షేత్రాల్లోనే చిరుధాన్యాల పంటలపై రైతులకు ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు చేశారు. రైతులకు అవగాహన కల్పించేందుకు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకూ ప్రతిపాదనలు పంపారు. సాగుపై గ్రామాల్లో రైతులతో ర్యాలీలు, ఎగ్జిబిషన్ల నిర్వహణ కోసం అధికారులు సమాయత్తమవుతున్నారు. చిరుధాన్యాలను తృణధాన్యాలని కూడా అంటారు. ఆహార ధాన్యాల్లో చిన్న గింజ కలిగిన గడ్డిజాతి పంటలు ఇవి. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఆహారం, పశుగ్రాసం కోసం పెంచుతున్నారు. వీటిలో మిల్లెట్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది.

# ఆరోగ్య ఉప కేంద్రంలో విస్తృత వైద్యసేవలు

పంగులూరు: ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా ప్రజలకు విస్తారమైన వైద్య సేవలు అందిస్తున్నామని, 14 రకాల వైద్య పరీక్షలు చేస్తూ, ప్రజలకు 67 రకాల మందులను పంపిణీ చేస్తున్నామని, మండలంలోని బయట మంజులూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సురేఖ అన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేఖ మాట్లాడుతూ, బీపీ, షుగరు, హిమోగ్లోబిన్ (హెచ్‌బి) పరీక్షతోపాటు, 14 రకాల పరీక్షలను రోగులకు చేస్తున్నామని, బీపీ, షుగర్ మొదలైన చిన్న చిన్న వాటితో కలుపుకొని మొత్తం రోగులకు, 67 రకాల మందులను ఇస్తున్నామని చ . ప్రతిరోజు ఓపి 20 వరకు వస్తుందని, రోజు రోజుకూ ఓపీ సంఖ్య కొంతమేర పెరుగుతోందని చెప్పారు. ఈ-సంజీవని ద్వారా, టెలి కాన్ఫరెన్స్‌లో డాక్టర్ ద్వారా ఫోన్ చేసి, పేషంట్లతో మాట్లాడిస్తున్నామని, పేషెంట్లకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నామని అన్నారు. బయటమంజులూరు ఉపకేంద్రం పరిధిలో బయటమంజులూరుతో పాటు, భగవాన్‌రాజుపాలెం గ్రామం కూడా ఉందని, ఈ రెండు గ్రామాలు కలిపి గర్భిణులు 29 మంది, బాలింతలు ఐదుగురు, పిల్లలు (0-5) 192 మంది ప్రస్తుతం ఉన్నారని సురేఖ తెలిపారు. ప్రతి బుధవారం బయటమంజులూరు, శనివారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లోని పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తుంటామని చెప్పారు. 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా మొదటి మంగళవారం బయట మంజులూరు, మూడో బుధవారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లో



రోగులకు డాక్టర్ పరీక్షలు చేసి మందులు ఇస్తుంటారని తెలిపారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా ఐరన్ టాబ్లెట్లను ప్రతి స్కూల్లోని పిల్లలకు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సోమ, గురువారాల్లో డ్రాప్స్ వేస్తామని తెలిపారు. ప్రతిరోజూ గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందని, గ్రామంలో జ్వరం ఉన్నవాళ్లను గుర్తించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. టీబీ ఉన్న వారిని కూడా గుర్తించి వారికి మందులు ఇవ్వడంతో పాటు, మందులను మింగించే పనిలో కూడా ఆశ కార్యకర్తలు సహకరిస్తున్నారని చెప్పారు. ఇంకా అనేక రకాల సేవలు ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తామంతా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) వి మాణిక్యం, ఆశాలు నల్లమద్ది సరిత, పుచ్చకాయల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పి పాఠశాలలో వసతుల కరువు

గోపాలపురం: గోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైస్కూల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 730 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. బాలికలు 344 మంది ఉండగా, బాలురు 386 మంది ఉన్నారు. వీరికి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మరుగుదొడ్ల కొరత, ఉన్న మరుగుదొడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉండడంతో బాలికలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. హైస్కూల్ కాంపౌండ్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కూడా వీటినే వినియోగించడంతో తగిన వసతులు లేక తీవ్ర అవస్థలు గురవుతున్నారు. అనేక సంవత్సరాల నుంచి బాలురకు మరుగుదొడ్లు వసతులు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో వారు చెరువుల వద్దకు, పొలాలలోకు వెళ్లి కాలకత్యాలు తీర్చుకుంటున్నారని ఆవేదన చెందారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాల కత్యాలు తీర్చుకునేందుకు చెరువులను, పొలాలను ఆశ్రయిస్తున్నామని వారు చెబుతున్నారు. బాలుర్లకు మరుగుదొడ్లు లేకపోవడంపై చాలా తీవ్ర సమస్య ఎప్పటినుండో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అగ్రహం వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లో చెరువుల వద్దకు లేక దూర ప్రాంతాలకు పొలాలలోకి వెళ్లి సమస్యను పరిష్కరించుకుంటున్నామని అన్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతల సహాయంతో 2017లో హైస్కూల్‌కు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు మంచినీరు అందించిన దాఖలాలే లేవని తల్లిదండ్రులు అంటున్నారు. ప్లాంట్ అసలు వినియోగంలోనే లేదని చెబుతున్నారు. సత్య సాయి బాబా మంచినీరు హైస్కూల్‌కు వచ్చేదని,



అది కూడా సుమారు అనేక ఏడాదిన్నర నుంచి రావడం లేదంటున్నారు. దీంతో పంచాయతీ నీళ్లనే తాగుతున్నారు. ఆ నీరు తాగడం ద్వారా అనేక సమస్యలు వస్తున్నాయని ఆవేదన చెందారు. కొంతమంది విద్యార్థిని విద్యార్థులు ఇంటి వద్ద నుండి వాటర్ బాటిల్‌లు తెచ్చుకుంటున్నప్పటికీ అని సరిపోకపోవడంతో పంచాయతీ నీరునే తాగుతున్నామని చెప్పారు. పాఠశాల ఆవరణలో 2020లో రూ.కోటీ 20 లక్షల నాబార్డు నిధులతో ఆరుతరగతి గదులు కట్టేందుకు పనులు మొదలు పెట్టారు. కొత్త తరగతి గదులు నిర్మించేందుకు పాడుబడిన తరగతు గదులను తొలగించారు. తగినన్ని తరగతి గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నేటికీ ఆ తరగతి గదుల నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో ఆ పనులు నత్తనడక నడుస్తున్నాయి. అసంపూర్తిగా ఉన్న ఆ గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. సుమారు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. నాబార్డు ద్వారా నిధులు సక్రమంగా రాకపోవడంతో పనులు నత్తనడకు నడుస్తున్నాయంటున్నారు.

# భూగర్భ జలాలే కీలకం



డెంకాడ : చిన్న రిజర్వాయర్లు, నదీ వ్యవస్థపై మన జిల్లా ఆధారపడి ఉందని, అందుకే భూగర్భ జలాలే ఎంతో కీలకమని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ బి.ఉమాశంకర్ తెలిపారు. ఎంవిజిఆర్ కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నాటికి అన్ని నివాసాలకు నిరంతరం తాగునీటి సరఫరాతో కుళాయి కనెక్షన్‌ను అందించే మిషన్‌ను గుర్తు చేశారు. భూగర్భ జలాల లభ్యతను పెంపొందించేందుకు పరిరక్షణ పద్ధతులు, రీఛార్జ్ మెలకువలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉద్బోధించారు. వ్యవసాయశాఖ శ్రీకాకుళం జిల్లా ఎఫ్‌టిసి డిప్యూటీ డైరెక్టర్ కె.త్రినాథస్వామి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న మంచినీటి వనరుల వినియోగాన్ని వివరించారు. అనంతరం ఎంవిజిఆర్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్ రాజు ఆధ్వర్యాన నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ముందుగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.రంగరాజు, ఎన్ఎస్ఎస్ పిఒ ఎన్.షణ్ముఖరావు, సివిల్ హెచ్‌ఒడి పి.మార్కండేయరాజు, సీనియర్ ఫ్యాకల్టీ ఎస్.చంద్రమౌళి, డిపార్ట్మెంట్ టిఅండ్ పి ఇన్‌ఛార్జి సిహెచ్‌వి రవిశంకర్ పాల్గొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని ఎంపిపి శంబంగి లక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తయారు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను వృద్ధి చేయొచ్చని పేర్కొన్నారు. నాటుకోళ్ల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంపిపి శంబంగి లక్ష్మి అన్నారు. వైకెపి కార్యాలయంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు లబ్ధిదారులకు నాటుకోళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, ఎంపిడిఒ అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

# మిర్చి పంట.. రైతు కంట్లో మంట

- ఆలస్యంగా సాగు
- తెల్ల, నల్ల తామర తెగుళ్ల దాడితో నష్టం



కూనవరం:పోలవరం ముంపు మండలాలలో మిర్చి పంట రైతు కళ్లలో మంట తెప్పిస్తున్నాయి. దీనికితోడు రెండేళ్లగా తెల్లతామర, నల్ల తామర తెగుళ్లు పంటపై దాడి చేయడంతో దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. మిర్చిధర ఒక క్వింటా రూ.18వేలు నుండి రూ.20వేలు వరకు ఉంది. అయితే పంట ఆలస్యంగా వేయడం,వదరల వల్ల పంట సాగు ఆలస్యం కాగా,తెల్ల,నల్ల తామర తెగుళ్లు ఉన్న పంటను నాశనం చేస్తున్నాయి. ముం పు మండలాల్లో అత్యధికంగా వేసే పంటలలో మిర్చి ఒకటి. ఇప్పుడు ఈ పంట వేయాలంటే రైతులు భయపడుతున్నారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల ఈ ఏడాది వరదలు ఎక్కువైన నేపథ్యంలో ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో వేయాల్సిన పంటలు రెండు నెలలు ఆలస్యంగా అక్టోబర్ నుండి నవంబర్ నెలల్లో వేయడం జరిగింది. మొదట మిర్చినారు పోసిన సమయంలోనే భారీగా వరదలు రావడంతో ఆ నారుముం పునకు గురై పాడైపోయింది. వరదలు తగ్గిన తరువాత మళ్లీ నారు పోసి పంట ఆలస్యంగా వేశారు. దీనికి తోడు రెండేళ్లగా తెల్ల తామర, నల్ల తామర తెగుళ్లు పంటపై దాడి చేయడంతో దిగుబడి రావడంలేదని రైతులు వాపోతున్నారు. మిర్చి ధర ఒక క్వింటా రూ.18 వేలు నుండి రూ.20వేలు వరకు ఉంది. అయినా తామర తెగులు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా వరదలు, తెగుళ్లు కారణంగా ఈ ఏడాది మిర్చి పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు.

# పెరుగుతున్న క్షయ రోగులు!



వరంగల్ :2025 నాటికి క్షయను దేశం నుంచి దూరం చేయాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవడానికి జిల్లాల క్షయ నిర్మూలన శాఖలు చర్యలు చేపడుతున్నా.. మరోపక్క చాప కింద నీరులా కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి గుర్తింపునకు ల్యాబ్‌టెక్నీషియన్లు తెమడ పరీక్షలు చేయడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో పరీక్ష చేయడానికి ఇబ్బంది కలిగితే వారు తెమడ పూతను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దగ్గర ఉన్న వరంగల్, హనుమకొండ జిల్లాల క్షయ నిర్మూలన కేంద్రంలో సిబినట్ యంత్ర సాయంతో 48 గంటల్లో వ్యాధి నిర్ధరణ చేసి నివేదిక ఇస్తారు. ఇక్కడ వ్యాధి నిర్ధారణ కానప్పుడు(ఉదా: ఊపిరితిత్తుల్లో క్షయ) తెమడతోపాటు ఎక్స్‌రే పరీక్ష చేస్తారు. అందులోనూ నిర్ధారణ కాకపోతే ఎల్‌పీఏ, ఎంజీఐటీ, లిక్విడ్ కల్చర్ పరీక్షలను హైదరాబాద్ లో చేయిస్తున్నారు. ఈ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిక్షయ్ పోషణ్ యోజన కింద రోగులకు ప్రతి నెలా రూ.500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తుండగా, వరంగల్ జిల్లాలో 882 మంది, హనుమకొండ జిల్లాలో 818 మంది రోగులు ప్రయోజనం పొందుతున్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో కేంద్ర ప్రభుత్వ క్షయ నిర్మూలన సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన మైక్రో బ్యాక్టీరియల్ కల్చర్ డ్రగ్ రెసిస్టెన్స్ నిర్ధారణ కేంద్రం(ఐఆర్ఎల్ కల్చర్ డీఎస్‌సి ల్యాబు) ఇప్పటివరకు ప్రారంభించలేకపోయారు. ఇది ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మూడేళ్లక్రితం పునాది వేయగా, గత సంవత్సరం నవంబరులో తెలంగాణ వైద్యసేవలు మౌలిక సదుపాయాల సంస్థ ల్యాబుకు అవసరమైన నిర్మాణాన్ని పూర్తిచేసింది. ల్యాబు యంత్రాలు వచ్చినా ఇప్పటికీ అమర్చకుండా బయటనే ఉంచారు. దీంతో ల్యాబు ఇప్పటికీ ప్రారంభించలేకపోయారు. ఈ ల్యాబు ప్రారంభమైతే రోగ నిర్ధారణ, చికిత్స సులభతరం కానుంది. ఇది ప్రారంభించకపోవడం వల్ల కొన్ని తెమడ పరీక్షలను హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిర్ధారణ కేంద్రంలో చేయించాల్సి వస్తోంది. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలున్నట్లయితే దగ్గరలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుడ్ని సంప్రదిస్తే వ్యాధినిర్ధారణ పరీక్షలు చేసి చికిత్స అందిస్తారు. ప్రాథమిక దశలోనే గుర్తించి సక్రమంగా మందులు వాడితే వ్యాధి నుంచి త్వరగా బయటపడొచ్చు.

# ఎరువుల తయారీతోనే సమస్యకు పరిష్కారం



నల్గొండ: పట్టణీకరణ ప్రభావంతో పట్టణాల్లో జనాభా ఏటా పెరిగిపోతుండగా.. నిత్యం టన్నుల కొద్దీ చెత్త వెలువడుతోంది. చెత్తను నిర్ణీత విధానంలో రీసైక్లింగ్ చేయకపోవడంతో.. డంపింగ్ యార్డుల్లో టన్నుల కొద్దీ పేరుకుపోతున్నాయి. నూతన పురపాలక చట్టం తెచ్చినప్పటికీ.. పట్టణాల్లో నిత్యం వెలువడే చెత్తను రీసైక్లింగ్ చేసి పర్యావరణానికి మేలు జరిగేలా ఎరువుల తయారీ చేపట్టక పోవటంతో సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పురపాలికల్లో రీసైక్లింగ్ చర్యలు అరకొరగానే సాగుతున్నాయి. తాజాగా ప్రభుత్వం సూర్యాపేట– నల్గొండ క్లస్టర్ పరిధిలో 11 పురపాలికల్లో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించటంతో చెత్త రీసైక్లింగ్ ప్రక్రియ మళ్లీ చర్చలోకి వచ్చింది. పురపాలిక వాహనాల్లో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నారు. నేరుగా డంపింగ్ యార్డులకు తరలించి చేతులు దులుపుకుటుంన్నారు. 2007లో ఉమ్మడి రాష్ట్రంలో నాటి పురపాలక సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రాంతీయ పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ ప్రత్యేక దృష్టిసారించి డంపింగ్ యార్డులను ‘ వ్యర్థ సమర్థ నిర్వహణ పార్కులు’గా మార్చి ఎరువులు తయారు చేయించారు. కమిషనర్లు, పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారులకు, ఇంజినీరింగ్ అధికారులకు తగిన శిక్షణ ఇప్పించి ఎరువులు తయారు చేయించటంతో పాటుగా డంపింగ్ యార్డులను సుందరంగా తీర్చిదిద్దించారు. 2008లో మిర్యాలగూడ పురపాలికలో నాటి కమిషనర్ రాయప్రోలు రాంబాబు ఎరువుల తయారీ విజయవంతంగా చేపట్టగా.. అప్పటి పురపాలిక సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రాంతీయ పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముక్తేశ్వరరావు డంపింగ్ యార్డును సందర్శించి అక్కడే భోజనాలు సైతం చేశారు. ఈ విధానాన్ని అన్ని పురపాలికల్లో అనుసరించాలని ఆదేశించినా.. ఆశించిన మేరకు ఫలితాలు రాలేదు. మరోవైపు కాలక్రమంలో ఎరువుల తయారీ ప్రక్రియ మిర్యాలగూడ పురపాలిక సహా ఇతర పురపాలికల్లో నిలిచి పోయింది. ప్రస్తుతం చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలను ప్రభుత్వం తొమ్మిది క్లస్టర్లుగా విభజించింది. నల్గొండ క్లస్టరులో నీలగిరి మున్సిపాలిటీతోపాటు మిర్యాలగూడ, సూర్యాపేట, చండూరు, చిట్యాల, చౌటుప్పల్, దేవరకొండ, నందికొండ, నేరేడుచర్ల, తిర్మలగిరి, హాలియా, హుజూర్‌నగర్ పట్టణాలను చేర్చారు. యాదాద్రి జిల్లాలోని మున్సిపాలిటీలను జనగాం క్లస్టర్‌లో చేర్చారు. ఆయా మున్సిపాలిటీల్లో వెలువడే వ్యర్థాలను నల్గొండ కేంద్రంగా పనిచేసే సీఅండ్‌డీ కేంద్రానికి తరలించి శుద్ధి చేసే విధంగా ప్రణాళిక తయారు చేశారు పురపాలికల్లో వ్యర్థాల తరలింపు బాధ్యతను ప్రభుత్వం ఐదునెలల క్రితం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించింది.

పురపాలిక అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం వ్యర్థాల తరలింపు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. అనుమతి పొందిన ఏజెన్సీ గతేడాది ఆగస్టులో పురపాలికల్లోని డంపింగ్ యార్డులను సందర్శించి డ్రోన్ సర్వేచేసి.. పేరుకున్న చెత్త నిల్వలను అంచనా వేశారు. చెత్తను రీసైకిల్ చేసేందుకు ప్రభుత్వం హర్షిత ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఈ సంస్థ కొంతవరకు ప్లాంటు ఏర్పాటు సామగ్రిని తీసుకువచ్చి ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పురపాలికల డంపింగ్ యార్డుల్లో ఉంచింది. ప్లాంట్లు ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు వ్యర్థాల తరలింపు ప్రక్రియ చేపట్టక పోగా నిల్వలు పేరుకుపోతున్నాయి. పలు ప్రాంతాల్లో వ్యర్థాల దుర్వాసనలను స్థానికులు భరించలేకపోతున్నారు. పొగతో ఇబ్బంది పడుతూ.. ఆందోళనలు చేస్తున్నారు.

# భూసార పరీక్షలకు ఇదే అదును!



పాలకుర్తి, :భూముల్లోని పోషకాల సాంద్రత స్థాయి ఏమిటో.. పొలం, చెలకకు ఏఏ ఎరువులు ఎప్పుడెప్పుడు వాడాలో ముందే తెలిస్తే రైతులు తాము పండించిన పంటల నుంచి ఆదాయం పొందడం ఖాయం. ఇందుకోసం రైతులు సాగుకు ముందే భూముల్లోని మట్టికి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రకృతి పరంగా పంటలకు అనుకూలమైన వాతావరణం లేకపోవడం, సరైన వర్షాలు పడకపోవడంతో మెట్ట ప్రాంతాల రైతులు ప్రతి ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు. పంటల సాగుకు చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. రైతులకు పంటల సాగుపై ఉన్న శ్రద్ధ.. భూమిలోని పోషకాల స్థితిని తెలుసుకోవడంపై ఉండడం లేదు. దీంతో విరివిగా రసాయన ఎరువులను వాడటంతో భూమిలో పోషకాలు దెబ్బతిని ఆశించినస్థాయిలో దిగుబడి రావడం లేదు. నేల స్వభావం తెలియక అతిగా క్రిమి సంహారక మందులు, ఎరువులను వినియోగిస్తుండడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. భూసార పరీక్షల ప్రాధాన్యంపై రైతు సదస్సులు, సమావేశాల్లో వ్యవసాయాధికారులు, సిబ్బంది పదేపదే చెబుతున్నా.. రైతులు ఆసక్తి చూపడం లేదు. అంతేకాక భూసార పరీక్షల ఫలితాలను సమయానికి అందించడం లేదని తెలుస్తోంది. భూమిలోని లోపాలను తెలుసుకోకుండా ఇష్టారీతిన పొలాల్లో ఎరువులు, మందులను వాడుతుండడంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆర్థికభారంతో కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. అదే భూసార పరీక్షలు చేయించుకుంటే భూమిలోని ఉదజని, లవణ సూచిక పోషకాలతో పాటు నత్రజని, భాస్వరం, పొటాష్‌ల లభ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అందుకనుగుణంగా సాగు చేస్తే పంట దిగుబడి పెరగడంతో పాటు ఎన్నో ప్రయోజనాలుంటాయి. రైతులు మంచి ఆదాయంతో వ్యవసాయంలో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంటుంది. రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలి. ఈ సమయం అనుకూలమైంది. వేసవిలో దుక్కి సిద్ధం చేసుకొని అధికారులకు మట్టి నమూనాలను ఇస్తే వారే పరీక్ష చేసి నివేదిక అందిస్తారు. భూమిలోని పోషకాలు, లవణాల లభ్యత తెలుసుకుంటే వాటి ఆధారంగా ఏఏ పంటలు వేసుకోవాలో గుర్తించవచ్చు. అదేరీతిలో ఎరువులను కూడా వాడొచ్చు. గ్రామాల్లో నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# కేంద్రాల్లో ఆహ్లాదం.. చిన్నారుల వికాసం




నర్సాపూర్:జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నారు. ఇందుకోసం 11 ఎంపిక చేశారు. ఒక్కో దానికి రూ.3.50 లక్షల చొప్పున సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. జిల్లాలోని సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసీడీఎస్) ద్వారా నాలుగు ప్రాజెక్టుల పరిధిలో నర్సాపూర్–5, అల్లాదుర్గం–1, రామాయంపేట–2, మెదక్–3 ఎంపిక చేశారు. నర్సాపూర్ పరిధి రెడ్డిపల్లి, చిన్నచింతకుంట, జక్కపల్లి, నర్సాపూర్–2, మల్కాపూర్ ఉన్నాయి. ఎంపిక చేసిన కేంద్రాలకు రంగులు వేయించడం, ప్రహరీ నిర్మాణం, గోడలపై ఆకట్టుకునేలా బొమ్మలు వేయించడం చేస్తున్నారు. మూడేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవసరమైన పౌష్టికాహారం చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. పరిశుభ్రంగా ఉంచి, ఆట వస్తువులను సమకూరుస్తున్నారు. గోడలపై ఆంగ్ల ఉచ్ఛరణకు సంబంధించిన పదాలు, తెలుగు, ఆంగ్లం అక్షరాలు, సీతాకోకచిలుకల బొమ్మలు, అక్షరాలను సూచించే చిత్రాలు, పండ్లు, కూరగాయలు, పూల మొక్కలు, పాలిచ్చే తల్లుల, చిన్నారుల చిత్రాలు ఆకర్షిస్తున్నాయి. చిన్నారుల సంరక్షణకు చర్యలు తీసుకోవడం ద్వారా కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు కేంద్రాలకు వచ్చినప్పుడు కొంత సమయాన్ని వెచ్చించేలాచర్యలు తీసుకుంటున్నారు. చిన్నారుల పరిస్థితిపై సీడీపీవోలు, పర్యవేక్షకులు,అంగన్వాడీ ఉపాధ్యాయినులు ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. పోషణ్ అభియాన్, ఆరోగ్యలక్ష్మీ పథకం అమలు చేస్తున్నారు. ఆరు నెలల నుంచి ఏడాది లోపు పిల్లలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, కేంద్రాల్లో ఇచ్చే బాలామృతాన్ని బిడ్డకు ఎలా అలవాటు చేయాలో కూడా చైతన్యపరుస్తున్నారు. పిల్లల బరువు ఎత్తు కొలతలు, తక్కువ బరువు ఉన్నవారి పోషణ ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. కేంద్రాల ఆవరణలో పెరటి తోటల పెంపకం చేపడుతున్నారు. కొన్ని కేంద్రాలను ఎంపిక చేసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. తద్వారా సాధించిన ఫలితాలను గమనించి భవిష్యత్తులో అన్ని కేంద్రాలను ఇదే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వసతుల్లో ఆదర్శంగా ఉంచడంతోపాటు, సేవల్లోనూ మెరుగుగా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం.

# నత్తనడకన మార్కెట్ నిర్మాణం




సంగారెడ్డి : సంగారెడ్డిలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయం పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొనుగోలుదారులు, వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా.. ఒకేచోట అన్నిరకాల వెజ్, నాన్‌వెజ్, పూలు, పండ్లు తదితరాలు విక్రయించేలా జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.6.70 కోట్లు మంజూరు చేసింది. పట్టణంలోని బైపాస్ రోడ్డు మలుపు వద్ద పాత గృహనిర్మితి కేంద్రం ఆవరణలో రెండెకరాల స్థలాన్ని కేటాయించారు. మొత్తం 60 వెజ్, 26 నాన్‌వెజ్, పూలు 18, పండ్ల కోసం మొత్తం 104 దుకాణాలను నిర్మించాలని నిర్ణయించారు. నిర్మాణ పనులను 2021 డిసెంబరు 16న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మార్కెట్‌ను ఏడాదిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అప్పట్లో మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఏడాది గడిచినా పనులు కేవలం పునాదులు, ఫిల్లర్ల స్థాయిలనే ఉన్నాయి. నిర్మాణ సామగ్రి కూడా నాసిరకమైనది వాడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని స్టీల్, సిమెంట్, ఇసుకకు బదులు రాతిపొడి(డస్ట)ని వాడుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో సమీకృత మార్కెట్ సముదాయం పనులు పూర్తయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉన్నారు. వీరితోపాటు చుట్టుపక్కల గ్రామాలైన అంగడిపేట, తాళ్లపల్లి, కులబ్‌గూర్, ఫసల్‌వాది, కంది, మల్కాపూర్, ఇరిగిపల్లి తదితర గ్రామాల ప్రజలు కూరగాయలు, పండ్లు, పూలను కొనడానికి సంగారెడ్డికే వస్తుంటారు. ఆది, సోమ, గురు, శుక్రవారాల్లో పట్టణంలో సంతలు జరుగుతాయి. ఈ సమయంలో పాత బస్టాండ్, కలెక్టరేట్, పోతిరెడ్డిపల్లి, బైపాసరోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. సమీకృత మార్కెట్ సముదాయం నిర్మాణం పూర్తయితే మాంసం, కూరగాయలు, పూలు, పండ్ల విక్రయాలు ఒకేచోట జరగడంతో ఇబ్బందులు తీరుతాయి. అందుకే అధికారులు స్పందించి మార్కెట్ సముదాయ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# నిర్లక్ష్యంతో వెనకబడి



మంచిర్యాల :మన ఊరు – మన బడి పథకం కింద చేర్చి నిధులు మంజూరు చేశారు. తాగునీటి వసతి, మరుగుదొడ్లు, కుర్చీలు, బెంచీలు వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు శిథిలావస్థకు చేరిన గదిని కూల్చివేసి నూతన భవనం నిర్మించాల్సి ఉంది. కానీ ఇంతవరకు పనులు పూర్తిచేయడం లేదు. మరుగుదొడ్డి పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. శిథిలమైన భవనాన్ని కూల్చే పనులు ఇటీవలే చేపట్టారు. సెలవు దినాల్లో పనులు చేయాల్సి ఉండగా ఓ వైపు పాఠశాల కొనసాగుతుండగానే మరో వైపు పనులు చేస్తున్నారు. దీంతో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. మధ్యాహ్న భోజనం వండేందుకు, విద్యార్థులు భోజనం చేసే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన మన ఊరు – మన బడి పథకం జిల్లాలో నత్తనడకన కొనసాగుతోంది. మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తిచేయాలని పాలనాధికారి కచ్చితమైన ఆదేశాలు జారీచేసినప్పటికీ పలు ప్రాంతాల్లో నేటికీ పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పనుల్లో వేగవంతం చేయాలని ఒత్తిడి తెస్తుండడంతో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనులు చేయాల్సి ఉండగా అనేక పాఠశాలల్లో పనులు ప్రారంభం చేయలేదు.ఓ వైపు పాఠశాల కొనసాగుతుండగానే మరో వైపు పనులు చేస్తున్నారు. దీంతో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. మధ్యాహ్న భోజనం వండేందుకు, విద్యార్థులు భోజనం చేసే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించి గడువు దగ్గర పడుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో చేపట్టిన మన ఊరు– మన బడి పనుల్లో చేస్తున్న జాప్యంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్ల నిర్మాణాలు, ప్రహరీలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పనుల్లో ఆలస్యమవుతుంది. కొన్ని చోట్ల గుత్తేదారులు, మరికొన్ని ప్రాంతాల్లో ఇసుక కొరత కారణంగా ఆలస్యమవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పనులు చేసే క్రమంలోనూ పలు పాఠశాలల్లో బోధనకు, మధ్యాహ్న భోజన నిర్వహణకు తీవ్ర ఆటంకమేర్పడుతుంది. ఈ ఆర్థిక ఏడాది పనులు పూర్తిచేసిన పక్షంలో మరికొన్ని పాఠశాలలను రెండో విడతలో ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సమాచారం.

# ఉమ్మడి జిల్లాలో పడిపోతున్న భూగర్భజలాలు



సూర్యాపేట :జోరుగా సాగు.. అతిగా బోర్ల వినియోగం.. పైగా వేసవి కాలం.. ఫలితం భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ప్రజలు ఈ విషయం గమనించి బోర్ల వినియోగాన్ని తగ్గించినట్లయితే ఈ పరిస్థితి నుంచి కాస్తయినా బయటపడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగానే కురియడంతో భూగర్భ జలాలు ఆశించిన స్థాయిలో ఉంటాయనుకున్నారు. కానీ రెండు నెలలుగా పరిస్థితి తలకిందులైంది. గత ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలతో పోలిస్తే పరిస్థితి దారుణంగా ఉంది. ఇంకొంతకాలం వ్యవసాయానికి బోర్ల వినియోగం ఉండటంతో ఇంకా తగ్గు ముఖం పట్టే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాకాలంలో బావుల్లో చేతికందే స్థాయిలో నీరు ఉంది. అయితే యాసంగి ఆరంభం నుంచే తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం నీటిని చేదుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బోర్లలో సైతం ఉబికివచ్చిన నీరు ప్రస్తుతం ఆగిఆగి వస్తున్నాయి. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, నాగారం మండలాల్లో భూగర్భ నీటి మట్టాలు దారుణంగా పడిపోయాయి. గత ఏడాది నాగారంలో 2.75 మీటర్ల లోతులో ఉండగా ప్రస్తుతం 11.19 మీటర్లకు పడిపోయాయి. నూతనకల్ మండలంలో సైతం అదే స్థాయిలో తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది 4.05 మీటర్ల లోతులో ఉండగా.. ప్రస్తుతం 11.16 మీటర్ల లోతులో ఉన్నాయి. జిల్లాలో భూగర్భ జలాలు తగ్గుతూ వస్తున్నాయని, భవిష్యత్తులో ఇంకా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నకిరేకల్, మునుగోడు ప్రాంతాల్లో సైతం అదే పరిస్థితి నెలకొంది. పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టాయి. యాదాద్రి జిల్లాలో తుర్కపల్లి, అడ్డగూడురు, రాజపేట మండలాల్లో నీటి మట్టం పడిపోయింది.

గ్రామీణ ప్రాంతాలు బోర్లపై ఆధారపడటంతో..ఈ సారి తాగునీటికి ఇబ్బందులుతప్పేలా లేదని తెలుస్తోంది.మరో రెండు నెలల్లో బోర్లు చాలా వరకు ఎండిపోయే పరిస్థితి. అధికారులు ఇప్పటి నుంచే మిషన్ భగీరథ నీటి ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నారు. వరికిసైతం మరో కొద్ది రోజులు నీటిని పెట్టాల్సి ఉంది. బోర్ల ఆగి పోస్తుండటంతో పూర్తి స్థాయిలో పొలానికి నీరు సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో చేసేది లేక చివరి పొలాన్ని వదిలేస్తున్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన అవసరం




నల్లగొండ,: క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో అన్నిమల్ల కొండల్‌రావు అన్నారు. ప్రపం చ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఎన్జీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్‌గా మందులు తీసుకుని, సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. జిల్లాలో రోజురోజుకు క్షయ వ్యాధుల సంఖ్య పెరుగుతోందన్నారు.వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని, ప్రాథమిక దశలోనే చికిత్స పొందితే నయమవుతుందన్నారు. అనంతరం ఎన్జీ కళాశాల నుంచి డీఎంహెచ్‌వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ పుల్లారావు, వేణుగోపాల్‌రెడ్డి, హరికృష్ణ, అనూష, రవిప్రసాద్, టీఎన్‌జీవోస జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, పద్మ, రఘురాంరెడ్డి, స్వరూపారాణి, హైమావతి, జానకి, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి మాన్యాలకు దిక్కెవరు..?



దుత్తలూరు:దుత్తలూరు మండలం నందిపాడులో పురాతన దేవాలయమైన రామలింగేశ్వరస్వామికి వివిధ ప్రాంతాల్లో సుమారు 70 ఎకరాలకు పైగా మాన్యం భూములున్నాయి. దేవాలయానికి విస్తారంగా భూములున్నా ధూపదీపాలు కరవయ్యాయి. గ్రామస్థులే వాటి నిర్వహణ చూసుకుంటున్నారు. ఆలయానికి భూములున్నా ఆక్రమణలో ఉన్నాయి. కొంతమంది భూములను ఆక్రమించుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారు. కలిగిరి మండలంలోని చిన్నఅన్నలూరు పంచాయతీపరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి 418 ఎకరాల మాన్యం భూములన్నాయి. ప్రతి ఏటా ఈ భూముల్లో కొన్నింటికి మాత్రమే వేలం నిర్వహిస్తున్నారు. చాలా భూమి అన్యాక్రాంతమవడంతో వేలం నిర్వహించడం లేదు. ఆలయానికి ఆలనా పాలన కరవైంది. అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29 ఎకరాల భూమి ఉంది. సుమారు 50 ఎకరాల మేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు. వాటికి ఎలాంటి కౌలు చెల్లించడంలేదు. వందల ఎకరాల్లో భూములన్నా దాతలు, భక్తుల సహకారంతో ధూపదీపాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాతలు ముందుకొచ్చి ప్రస్తుతం ఆలయానికి అభివృద్ధి పనులు చేపట్టారు. పరిస్థితి పైన పేర్కొన్న దేవాలయాల్లోనే కాదు... జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల నెలకొంది. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది దేవదేవుడే. మన సమస్యలను తీర్చాలని కోరుతూ ఆలయాలకు వెళతాం. కాసేపు స్వామి ముందు కూర్చొని సమస్యలు పరిష్కరించాలని రెండు చేతులెత్తి వేడుకుంటారు. ఐతే ఆ దేవుడి కష్టాలను మాత్రం ఎవరూ చూడటం లేదు.అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29 ఎకరాల భూమి ఉంది. సుమారు 50 ఎకరాల మేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు. వాటికి ఎలాంటి కౌలు చెల్లించడంలేదు. వందల ఎకరాల్లో భూములన్నా దాతలు, భక్తుల సహకారంతో ధూపదీపాలు నిర్వహించాల్సిన జిల్లాలో పురాతన, గతంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు వెయ్యికి పైగానే ఉన్నాయి. ప్రతి మండలంలో ఆలయాలకు సంబంధించిన వందల ఎకరాల భూములున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అత్యంత విలువైనవి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో వాటి పరిధిలో ఉన్న వందలాది ఎకరాలకు వేలం నిర్వహించి వచ్చిన నగదులో అభివృద్ధి చేయడంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించే వారు. కానీ నేడు చూద్దామన్నా ఆ పరిస్థితి కనిపించడంలేదు. దాతలు ముందుకొచ్చి అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆలయ భూములను పోటీలు పడి వేలంలో గ్రామస్థులు దక్కించుకునేవారు. రానురాను భూముల విషయం ఇటు అధికారులు అటు గ్రామస్థులు పట్టించుకోకపోవడంతో అనేక మండలాల్లో భూములు అన్యాక్రాంతమయ్యాయి. దుత్తలూరు, కలిగిరి తదితర మండలాల్లో ఆక్రమించుకొని, కౌలు చెల్లించకుండానే సాగు చేసుకుంటున్నారు.


నిబంధనల ప్రకారం వేలం ర్వహిస్తే భారీగా ఆదాయం వచ్చే అవకాశమున్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఆలయ భూములు ఆక్రమణలకు గురవుతున్నా చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆక్రమణదారులు ప్రతి ఏటా భూములను సాగు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

# ఫాస్ట్‌ఫుడ్ దూరం పెడితేనే సేఫ్



ఖమ్మం, : ఎంతకాలం బతికామన్నది కాదు.. ఎంత ఆరోగ్యంగా జీవించామన్నదే ప్రధానం. ఇలా ఆరోగ్యంగా జీవించాలంటే మనం తీసుకునే ఆహారం మంచిదై ఉండాలి. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే రోగాల పాలవడం ఖాయం. అందుకే మనం తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండాలి. అనారోగ్యాన్ని కొనితెచ్చే జంక్‌ఫుడ్స్ తీసుకోకూడదు. నోటి రుచి కోసం మనం తీసుకునే కలర్‌ఫుల్ పదార్థాలన్నీ మన శరీరానికి హాని చేసేవే. డయాబెటిస్, బీపీ, స్థూలకాయం.. ఇలా సర్వ రోగాలకూ క్రమం తప్పి ఆహారం తీసుకుంటూ ఉండడం, ఫాస్ట్‌ఫుడ్ తినడమే. ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉంటే తప్ప ఆ వ్యాధుల నుంచి తప్పించుకోలేము. ఈరోజుల్లో ఫాస్ట్ ఫుడ్ కల్చర్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా చిన్నారులు, పెద్దలు పిజ్జాలు, బర్గర్లు, ఫ్రైడ్ రైస్ వంటి వాటిపై ముక్కువ చూపుతున్నారు. చిన్న వయస్సులోనే రోగాల పాలవుతున్నారు. అధికంగా బరువు పెరుగుతున్నారు. మరికొందరు స్థూలకాయం, టైప్–2 మధుమేహం బారినపడుతున్నారు. శిశువు దశ నుంచి వృద్ధాప్యం వరకు శరీరానికి అవసరమయ్యే ఆహారం ఒకలా ఉండదు. వైద్యులు, డైటీషియన్ల సూచనలు పాటించాలి. దీనికి తోడు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. శరీర జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. ఆయుష్షు పెరుగుతుంది. హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్డు పక్కన చిన్న బండ్లపై బజ్జీలు, పకోడి, పుణుగులు అమ్మేవారు ఎక్కువగా పామాయిల్ నూనె వాడతారు. నూనెను ఒకసారి మరిగించి ఆహార పదార్థాలు వండుకుంటనే అది శరీరానికి మేలు చేస్తుంది. అదే నూనెను రెండు, మూడు సార్లు వినియోగిస్తే అది విషయంతో సమానం.

# ఇసుక దొరక్క.. నిర్మాణం సాగక



చిత్తూరు : జిల్లాలోని గృహ లబ్ధిదారులను ఇసుక కొరత వేధిస్తోంది.. ఫలితంగా నిర్మాణాలు మందగమనంలో సాగుతున్నాయి. వ్యయం పెరిగి అదనపు భారం పడుతోంది.. ఆర్థిక స్థోమత ఉన్న వ్యక్తులపై ఈ ప్రభావం పెద్దగా లేకున్నప్పటికీ ప్రధానంగా పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. వారు ట్రాక్టర్ డ్రైవర్లను ఒకట్రెండు రోజులపాటు రేవుల్లో ఉంచితేనే ఇసుక లభిస్తోంది. ఇందుకు అదనంగా ఖర్చవుతుండటంతో మధ్యలోనే నిర్మాణాలు వదిలేస్తున్నారు. అదే ప్రభుత్వం చెప్పిన ధరకు తక్కువ సమయంలోనే ఇసుక అందేలా చర్యలు తీసుకుంటే నిర్మాణాలు జోరుగా సాగే అవకాశం ఉంది. 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు'లో భాగంగా 2020-21లో జిల్లావ్యాప్తంగా 72,272 ఇళ్లు మంజూరు కాగా డిసెంబరు చివరినాటికి 17 వేలు మాత్రమే పూర్తయ్యాయి. ఇదే క్రమంలో సచివాలయాలు, ఆర్‌బీకేలు, ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం యంత్రాంగాన్ని ఆదేశించింది. వీటికితోడు 'నాడు- నేడు' పనులూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఒత్తిడి తెస్తోంది. ఇందుకు తగ్గట్టు ఇసుక లభ్యత లేకపోవడంతో 'నాడు- నేడు' పనులు మందగించాయి.

# పేరుకే రైతు సమన్వయ సమితులు




కామారెడ్డి, : వ్యవసాయ అధికారులకు, రైతులకు సంధానకర్తగా వ్యవహరించి సమన్వయ పరిచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసింది. కానీ అవి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నాయి. రైతుబంధు సమితులుగా పేరు మార్చినా రైతులకు ఎలాంటి ఉపయోగం కలగడం లేదు. నిధులు, బాధ్యతలు లేకపోవడంతో కోఆర్డినేటర్లు ఉత్సవ విగ్రహాలుగా మారారు. వ్యవసాయశాఖతో సమన్వయం కుదురకపోవడంతో రైతులకు సలహాలు, సూచనలు అందక ఇబ్బంది పడుతున్నారు. మొదట రైతు సమన్వయ సమితిలుగా ఆవిర్భవించిన కమిటీలు కాలక్రమంలో రైతుబంధు సమితిలుగా మారాయి. ఈ సమితిలు గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా విస్తరించి రాష్ట్రస్థాయిలో కమిటీగా ఉంది. ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో రైతులకు మేలు జరుగుతుందని భావించినా అసలు ఉద్దేశ్యాన్ని గాలికొదిలేయడంతో అభాసుపాలవుతోంది. 2018 ఫిబ్రవరిలో ఏర్పాటు అయినప్పటి నుంచి సమితిల్లోని సభ్యులకు ఎలాంటి బాధ్యతలు, విధులు అప్పజెప్పలేదు. అడపా దడపా ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానం అందుతున్న వారి ద్వారా రైతులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు అందిన దాఖలాలు లేవు. జిల్లాలో 22 మండలాల్లో మండల సమన్వయ సమితి, 526 గ్రామాల్లో గ్రామ సమన్వయ సమితిలు కో ఆర్డినేటర్లను నామినేటెడ్ పద్ధతిలో నియమించారు. జిల్లా స్థాయిలో సైతం జిల్లా సమన్వయ సమితి కో ఆర్డినేటర్‌ను నియమించారు. రైతు సమన్వయ సమితులకు సంబంధించిన విధి విధానాలతో జీవో29 జారీ చేసింది. ప్రభుత్వ నామినేటెడ్ ద్వారా గ్రామ,మండల, జిల్లా రాష్ట్ర రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ అప్పట్లో ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ జీవో ప్రకారం గ్రామ రెవెన్యూ స్థాయిలో 15 మంది, మండలస్థాయిలో 24 మంది, జిల్లా స్థాయిలో 24 మంది,రాష్ట్రస్థాయిలో 42 మంది సభ్యులతో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమితిలకు ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో ఒక సమన్వయ కర్తను నియమించింది.రైతు కష్టకాల ంలో ఉన్నప్పుడు రైతు సమన్వయ సమితి సభ్యులు అవసరమైన సేవలను అందించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఎక్కడా అలాంటి సేవలు కనిపించడం లేదు. కనీసం గ్రామాల్లో పర్యటించి రైతు సమస్యలను తెలుసుకునే ప్రయత్నం కూడా జరగడం లేదు. మరో 2 నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతోంది. అప్పట్లో రైతుబంధు సమితిలకు ప్రభుత్వం అన్ని రకాల అధికారాలు కట్టబెడుతుందన్న ప్రచారం జరిగింది. రైతుబంధు పథకం, రైతు బీమా, గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి సభ్యులు వస్తారని, పంటలకు గిట్టుబాటు ధరలు, క్రాప్ కాలనీలు ఏర్పాటు వంటి వాటిలో కీలక బాధ్యతలు అప్పగిస్తారని ప్రచారం జరిగింది.


# అంగన్‌వాడీ కేంద్రాలపాలలో సరఫరా అస్తవ్యస్తం



అనకాపల్లి: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరా అయోమయంగా మారింది. గత ఏడాది కాలంలో పలుమార్లు సక్రమంగా పంపిణీ చేయలేదు. మార్చి నెలలో జిల్లాలో సగానికిపైగా అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు అందలేదు. ఏప్రిల్ నెలకు సంబంధించి కాంట్రాక్టు సంస్థ జిల్లాకు అవసరమైన పాల ప్యాకెట్‌లను ఇంతవరకు పూర్తిస్థాయిలో పంపలేదు. దీంతో సమీప కేంద్రాల్లో అందుబాటులో వున్న పాల ప్యాకెట్లను సర్దుబాటు చేస్తున్నారు.జిల్లాలో 10 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,908 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి నెలా సుమారు 20 వేల మందికిపైగా గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారులు దాదాపు 45 వేల మందికి పాలు పంపిణీ చేస్తుంటారు. గర్భిణులు, బాలింతలకు రోజుకు 200 మిల్లీలీటర్లు, చిన్నారులకు రోజుకు 100 మిల్లీ లీటర్ల చొప్పున నెల మొత్తానికి కలిపి ఒకసారి టెట్రా ప్యాకెట్లను అందజేయాలి. ప్రతి నెలా జిల్లాకు మూడు లక్షల లీటర్ల మేర పాలు అవసరం అవుతాయి. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టాలి. ఆ మేరకు కాంట్రాక్టర్ పాలు సరఫరా చేయాలి. అయితే జిల్లాల పునర్విభజన తరువాత అంగన్‌వాడీ కేంద్రాలకు సంపూర్ణ పోషకాహారం పంపిణీలో తీవ్రం జాప్యం జరుగుతున్నది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాగా వున్నప్పుడు పాల పంపిణీ కాంట్రాక్టు పొందిన సంస్థే ఇప్పటికీ పాలు పంపిణీ చేస్తుండడంతో స్థానిక అధికారులకు పూర్తి స్థాయి సమాచారం రావడం లేదు. పాలు పంపిణీ వ్యవహారాలను ఇప్పటికీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధికారులే పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. దీంతో పాల పంపిణీలో తరచూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 2022 మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పాల సరఫరా జరగలేదు. దీనిపై జిల్లా ఐసీడీఎస్ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాయడంతో తరువాత పాలు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో పంపిణీ చేయాల్సిన 2.9 లక్షల లీటర్లకు రెండు రోజుల కిందట వరకు కేవలం 56,500 లీటర్లు మాత్రమే జిల్లాకు చేరాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు కొద్ది కొద్దిగా సర్దుబాటు చేస్తున్నారు. దీంతో చాలా మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పాలు పంపిణీ కాని పరిస్థితి నెలకొంది. బుచ్చెయ్యపేట మండలంలో మార్చి నెలలో అరకొరగానే పాల పంపిణీ జరగ్గా ఈనెల కూడా అదే పరిస్థితి నెలకొంది.

అనకాపల్లి, కశింకోట, నక్కపల్లి మండలాల్లో పాలు పంపిణీ చేయలేదు. పాల ప్యాకెట్‌ల పంపిణీ వ్యవహారం మొత్తం అమరావతి నుంచి పర్యవేక్షిస్తుండడంతో జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం ఇండెంట్ పెట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప సకాలంలో పాలు ఎందుకు సరఫరా కావడం లేదన్నపై ఉన్నతస్థాయి అధికారులను అడగలేకపోతున్నారు. కాగా అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరా అస్తవ్యస్తంగా వుండడంపై జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉషారాణిని వివరణ కోరగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఒకటి రెండు రోజుల్లో పాల ప్యాకెట్‌లు వస్తాయని, వెంటనే పంపిణీ చెస్తామని చెప్పారు.

# విద్యుత్ కోతలతో రైతులు సతమతం



మెదక్, : వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వ చెబుతున్నా ఆచరణలో మాత్రం కరెంటు కోతలు నిత్యకృత్యమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే పంట పొలాలకు విద్యుత్ సరఫరా అవుతుండటంతో వరి నాట్లకు సాగు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. మెదక్ జిల్లాలో జిల్లావ్యాప్తంగా యాసంగిలో దాదాపు 2లక్షల 10 వేల ఎకరాల వరి సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు 1.32 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి నాట్లు పూర్తయినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ఇందులో సుమారు లక్ష మంది రైతులు బోరు బావుల మీదే ఆధారపడి సాగు చేస్తున్నారు. యాసంగిలో వరి సాగు 80 శాతం వరకు బోర్ల ఆధారంగానే జరుగుతుంది. జిల్లాలో 57,693 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధమయ్యాయి. పొలాలను దమ్ము చేయడానికి సరిపడా నీరందక నాట్లు ఆలస్యమవుతున్నాయి. వ్యవసాయానికి 10 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నప్పటికీ అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. సమయపాలన లేకపోవడంతో రైతులకు పవర్ కట్ వేళలు తెలియడం లేదు. రోజూ తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నప్పటికీ పలుమార్లు సరఫరాలో అంతరాయం కలుగుతున్నది. దీంతో రోజులో ఎకరం పొలం కూడా దమ్ము చేయలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. మరోవైపు ఇప్పటికే నాట్లు వేసుకున్న పొలాలకు కూడా నీటి అవసరం ఎక్కువవుతున్నది. అవసరమైన సమయంలో పంటలకు నీటి తడులు అందడం లేదు. మాఘమాసం ఆరంభంలోనే పగటి ఉష్ణోగ్రతలు తీవ్రతంగా ఉండడంతో రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో నీటి వినియోగం పెరుగుతుంది. నీటి ఎద్దడి ఏర్పడితే పంట దిగుబడిపైనా ప్రభావం చూపుతుందని రైతులు అంటున్నారు. వరి సాగును నియంత్రించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా లేదు. యాసంగిలో సీజన్‌లో ఇక్కడ ఉత్పత్తి చేసిన వడ్లను బాయిల్డ్ రైస్‌గా మాత్రమే మార్చగలమని మిల్లర్లు చెప్తుండగా.. బాయిల్డ్ రైస్ తీసుకునే ఉద్దేశం లేదని కేంద్రం తేల్చి చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వం వరి సాగును నియంత్రించాలని నిర్ణయించింది.

# గోదావరి ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన సింగరేణి అధికారులు



గోదావరిఖని : మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిన తరువాత గోదావరి నదిలో నీటి ప్రవాహం లేకపోవడం, పారిశ్రామిక వ్యర్థాలు, పట్టణ వ్యర్థాలు గోదావరినదిలో కలువడంతో నీరు రంగు మారిందని, దీని శాశ్వత పరిష్కారం కోసం చర్యల్లో భాగంగా సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్, పీపీ) బలరాంనాయక్, ఆర్‌జీ-1 జీఎం కల్వల నారాయణ ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించారు. గోదావరినది వద్ద ఇన్‌టేక్ వెల్, గంగానగర్ వద్ద ఉన్న ఫిల్టర్‌బెడ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బలరాంనాయక్ మాట్లాడుతూ పూణె నుంచి స్పెషల్ స్కూబా డ్రైవర్స్ టీమ్‌ను పిలిపించి 20మీటర్ల లోతులో పేరుకుపోయిన ఇసుకను, బురదను మడ్ పంపుల ద్వారా తీయడం జరుగుతుందని, దీంతో ఫిల్టర్ సరిగా జరిగి సురక్షిత నీటిని కార్మిక వాడలకు సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. గోదావరిలో ప్రవాహం లేకపోవడంతో పారిశ్రామిక వ్యర్థ పదా ర్థాలు, పట్టణ ప్రాంత వ్యర్థాలు గోదావరినదిలో కలువడం వల్ల నీటిని ఫిల్టర్ చేసినప్పటికీ నీరు రంగుమారి రావడం జరుగుతుందన్నారు. వరదల మూలంగా ఇన్‌ఫిల్టర్ గ్యాలరీ దెబ్బతినడం వల్ల సమస్య తలెత్తిందని, పవర్‌హౌస్ పక్కన 1.5మిలియన్ గ్యాలన్ల సామర్థ్యం ఫిల్టర్ బెడ్ ద్వారా కాలనీలకు 10ఎంఎల్‌డీ నీటిని శుద్ధి చేసి వినియోగించాలని సూచించారు. ఆయన వెంట జీఎం(సివిల్) కార్పొరేట్ రమేష్‌బాబు, క్వాలిటీ ఏజీఎం ప్రసాద్‌రావు, డీజీఎం(సివిల్) నవీన్, ఇంజనీర్ వెంకటేశ్వర్‌రావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులతో గ్రామాల్లో అభివృద్ధి




కాల్వశ్రీరాంపూర్ : జీఎస్ కూలీలను పెంచితే గ్రామాభివృద్ధి నిధులు సమకూరుతాయని, దీంతో మన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాల యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈజీఎస్ కూలీలు పెరగడం వలన గ్రామానికి అదనపు నిధులు మంజూరై ఆ నిధుల ద్వారా సీసీ రోడ్లు, కల్వర్టులు, బిల్డింగ్‌లు నిర్మించుకోవచ్చునన్నారు. ఈజీఎస్ నిధు ల ద్వారా ఇప్పటి వరకు ఈ మండలంలో రూ.2.7కోట్లతో అభివృద్ధి పనులు చేయ డం జరిగిందన్నారు. మరో కోటిన్నర నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. హుస్సేన్‌మియా వాగులో కూలీల రెండు చెక్ డ్యామ్‌లను మరమ్మతులు చేయించ డం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న లింకు రోడ్లు బాగుచేయడం జరుగుతుందన్నారు. జాఫర్ ఖాన్ పెంకలవాగుపై ఉన్న రహదా రిపై బ్రిడ్జి నిర్మాణానికి నాలుగున్న కోట్లు మంజరయ్యాయని, త్వరలో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న కల్వర్టులను మరమ్మతులు చేపిస్తామన్నారు. 240డబుల్ బెడ్ రూమ్‌లు పూర్తయ్యాయని, తాగునీరు, కరెంటు ఏర్పాటు చేసి త్వరలో అర్హులను ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయి స్తామన్నారు. ఈ నియోజకవర్గంలో 22వేల మంది దళితులు ఉన్నారని, అందరికీ దశల వారీగా దళితబంధు ఇస్తామన్నారు. 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆరు పడకలుగా ఏర్పాటు చేయడంపై సంబంధిత మంత్రిలో మాట్లాడి 30పడకల ఆసుపత్రిగానే ఉండచడం జరుగుతుందన్నారు. పోస్టుమార్టం గదిని కూడా వినియోగంలోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ముందు 81మంది కళ్యాణలక్ష్మి లబ్ధిధారులకు చెక్కులు అందజేశారు. మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ బైరం రమేష్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు విషయంలో సుమారు కోటి రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతుల వద్ద అక్రమంగా వరిధాన్యం బస్తాకు 3కిలోలు కోతలు పెట్టి రైతులను తీవ్రంగా నష్టపరిచారన్నారు. ఈ విషయంపై పూర్తి ఆధారాలతో నిరూపిస్తామన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**